



రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణసంస్థ
తెలంగాణ, హైదరాబాదు.

2025-26

విద్యార్థుల వికాసానికి ప్రభుత్వ కానుక



# వెన్నెల – 3

# తెలుగు వాచకం

## ఎనిమిదో తరగతి

(ఇతర మాధ్యమాల వారికోసం )

2025-26

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాదు

విద్యార్థుల వికాసానికి ప్రభుత్వ కానుక

SCERT TELANGANA


# నా గురించి...

| | | |
|---|---|---|
| నా పేరు | : | ________________ |
| మా అమ్మ పేరు | : | ________________ |
| మా నాన్న పేరు | : | ________________ |
| మా ఊరి పేరు | : | ________________ |
| మా మండలం పేరు | : | ________________ |
| మా జిల్లా పేరు | : | ________________ |
| రాష్ట్రం పేరు | : | ________________ |
| మా బడి పేరు | : | ________________ |
| మాకు తెలుగును బోధించువారు | : | ________________ |
| నాకు ఇష్టమైనవారు | : | ________________ |
| నాకు ఇష్టమైనవి | : | ________________ |

నేను సెలవురోజుల్లో ________________

________________________________

________________________________ చేస్తాను.



# తెలంగాణ రాష్ట్రం, రాష్ట్ర చిహ్నాలు

తెలంగాణ రాష్ట్రం 2వ జూన్, 2014న ఏర్పడింది. తెలంగాణ భారతదేశంలో 29వ రాష్ట్రంగా అవతరించింది.

## రాష్ట్ర చిహ్నాలు

| | | |
|---|---|---|
| మన రాష్ట్ర జంతువు | – | ‘జింక’ |
| రాష్ట్ర పక్షి | – | ‘పాలపిట్ట’ |
| రాష్ట్ర వృక్షం | – | ‘జమ్మిచెట్టు’ (శమీవృక్షం) |
| రాష్ట్ర పుష్పం | – | ‘తంగేడుపువ్వు’ |

SCERT, TELANGANA

# వెన్నెల-3

## తెలుగు వాచకం (ఇతర మాధ్యమాలవారి కోసం)

## ఎనిమిదో తరగతి

SCERT, TELANGANA

విద్యవల్ల ఎదగాలి
వినయంతో మెలగాలి

చట్టాలను గౌరవించాలి
హక్కులను పొందాలి

"నా తెలంగాణ కోటి రత్నాల వీణ"

తెలంగాణ ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాద్

© Government of Telangana, Hyderabad

*First Published 2020*
*New Impression 2021, 2022, 2023, 2024*
*Republished - 2025*

**All rights reserved**

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser.

The copy right holder of this book is the Director of School Education, Hyderabad, Telangana.

This Book has been printed on 70 G.S.M. Maplitho
Title Page 200 G.S.M. White Art Card

**తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2025-26**

*Printed in India*
at the Telangana Govt.Text Book Press,
Mint Compound, Hyderabad,
Telangana.

SCERT, TELANGANA

# తెలంగాణ ప్రభుత్వం

## పాఠశాల విద్యాశాఖ



## తెలంగాణ తల్లి

తెలంగాణ ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాదు

SCERT, TELANGANA

# రాష్ట్ర గీతం

1. జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం
ముక్కోటి గొంతుకలు ఒక్కటైన చేతనం
తరతరాల చరితగల తల్లీ నీరాజనం
పదపదాన నీ పిల్లలు ప్రణమిల్లిన శుభ తరుణం
జై తెలంగాణ జై జై తెలంగాణ
జై తెలంగాణ జై జై తెలంగాణ

2. పంపనకు జన్మనిచ్చి బద్దెనకు పద్యమిచ్చి
భీమకవికి చనుబాల బీజాక్షరమైన తల్లి
హాలుని గాథాసప్తశతికి ఆయువులూదిన నేల
బృహత్కథల తెలంగాణ కోటిలింగాల కోన
జై తెలంగాణ జై జై తెలంగాణ
జై తెలంగాణ జై జై తెలంగాణ

3. ప్రజల భాషలో కావ్య ప్రమాణాలు ప్రకటించిన
తెలుగులో తొలి ప్రజాకవి పాలకుర్కి సోమన్న
రాజ్యాన్నే ధిక్కరించి రాములోరి గుడిని గట్టి
కవిరాజై వెలిగె దిశల కంచర్ల గోపన్న
జై తెలంగాణ జై జై తెలంగాణ
జై తెలంగాణ జై జై తెలంగాణ

4. కాళిదాస కావ్యాలకు భాష్యాలను రాసినట్టి
మల్లినాథసూరి మా మెతుకుసీమ కన్న బిడ్డ
ధూళికట్టనేలినట్టి బౌద్ధానికి బంధువతడు
దిగ్నాగుని గన్న నేల ధిక్కారమె జన్మహక్కు
జై తెలంగాణ జై జై తెలంగాణ
జై తెలంగాణ జై జై తెలంగాణ

5. పోతనదీ పురిటిగడ్డ రుద్రమదీ వీరగడ్డ
గండర గండడు కొమురం భీముడే నీ బిడ్డ
కాకతీయ కళాప్రభల కాంతిరేఖ రామప్ప
గోలుకొండ భాగ్యనగరి గొప్పవెలుగు చార్మినారు
జై తెలంగాణ జై జై తెలంగాణ
జై తెలంగాణ జై జై తెలంగాణ

6. రాచకొండ ఏలుబడిగ రంజిల్లిన రేచర్ల
సర్వజ్ఞ సింగ భూపాలుని బంగరు భూమి
వాణి నా రాణి అంటు నినదించిన కవికులరవి
పిల్లల మర్రి పిన వీరభద్రుడు మాలో రుద్రుడు
జై తెలంగాణ జై జై తెలంగాణ
జై తెలంగాణ జై జై తెలంగాణ

7. సమ్మక్కలు సారక్కలు సర్వాయి పాపన్నలు
సబ్బండ వర్ణాల సాహసాలు కొనియాడుతు
ఊరూర పాటలైన మీరసాబు వీరగాథ
దండు నడిపె పాలమూరు 'పండుగోల్ల సాయన్న'
జై తెలంగాణ జై జై తెలంగాణ
జై తెలంగాణ జై జై తెలంగాణ

8. కవి గాయక వైతాళిక కళలా మంజీరాలు
డప్పు ఢమరుకము డక్కి శారద స్వరనాదాలు
పల్లవులా చిరు జల్లుల ప్రతి ఉల్లము రంజిల్లగ
అను నిత్యం నీ గానం అమ్మ నీవె మా ప్రాణం
జై తెలంగాణ జై జై తెలంగాణ
జై తెలంగాణ జై జై తెలంగాణ

9. జానపద జనజీవన జావళీలు జాలువార
జాతిని జాగృతపరచే గీతాల జన జాతర
వేలకొలదిగా వీరులు నేల ఒరిగి పోతేనేమి
తరుగనిదీ నీ త్యాగం మరువనిదీ శ్రమయాగం
జై తెలంగాణ జై జై తెలంగాణ
జై తెలంగాణ జై జై తెలంగాణ

10. బడుల గుడులతో పల్లెల ఒడలు పులకరించాలి
విరిసే జనవిజ్ఞానం నీ కీర్తిని పెంచాలి
తడబడకుండా జగాన తల ఎత్తుకోని బ్రతుక
ఒక జాతిగ నీ సంతతి ఓయమ్మ వెలగాలి
జై తెలంగాణ జై జై తెలంగాణ
జై తెలంగాణ జై జై తెలంగాణ

11. సిరి వెలుగులు జిమ్మె సింగరేణి నల్ల బంగారం
అణువణువున ఖనిజాలే నీ తనువున సింగారం
సహజమైన వన సంపద సక్కనైన పువ్వుల పొద
సిరులు పండె సారమున్న మాగాణమె కద నీ యెద
జై తెలంగాణ జై జై తెలంగాణ
జై తెలంగాణ జై జై తెలంగాణ

12. గోదావరి కృష్ణమ్మలు తల్లీ నిను తడుపంగ
పచ్చని మా నేలల్లో పసిడి సిరులు పండంగ
సుఖశాంతుల తెలంగాణ సుభిక్షంగ ఉండాలె
ప్రతి దినమది తెలంగాణ ప్రజల కలలు పండాలి
జై తెలంగాణ జై జై తెలంగాణ
జై తెలంగాణ జై జై తెలంగాణ

– అందెశ్రీ

SCERT, TELANGANA

## జాతీయ గీతం

జనగణమన అధినాయక జయహే!
భారత భాగ్యవిధాతా!
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కళ, వంగ!
వింధ్య, హిమాచల, యమునా, గంగ!
ఉచ్ఛల జలధి తరంగా!
తవ శుభనామే జాగే!
తవ శుభ ఆశిష మాఁగే
గాహే తవ జయగాథా!
జనగణ మంగళదాయక జయహే!
భారత భాగ్య విధాతా!
జయహే! జయహే! జయహే!
జయ జయ జయ జయహే!!

– రవీంద్రనాథ్ ఠాగూర్

## వందేమాతరం

వందేమాతరం వందేమాతరం
సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్యశ్యామలాం మాతరం
వందేమాతరం
శుభ్రజ్యోత్స్నా పులకిత యామినీం
ఫుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరం
వందేమాతరం వందేమాతరం

– బంకించంద్ర ఛటర్జీ

## ప్రతిజ్ఞ

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరూ నా సహోదరులు. నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషి చేస్తాను.

నా తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను, పెద్దలందరిని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను. జంతువులపట్ల దయతో ఉంటాను.

నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

– పైడిమర్రి వేంకట సుబ్బారావు

SCERT, TELANGANA

# ముందుమాట

తెలంగాణ రాష్ట్రంలో ప్రజల వ్యావహారిక భాష 'తెలుగు'. ప్రజల దైనందిన వ్యవహారాల్లో తెలుగు భాషోపయోగం తప్పనిసరి. తెలంగాణలో నివసిస్తున్నవారందరూ తెలుగు భాషలో పట్టు సాధించాలి. రాష్ట్రంలోని విద్యార్థులు మన సంస్కృతి, సాహిత్యం, చరిత్ర, వైభవాల గురించి తెలుసుకోవలసిన అవసరం ఉంది. తెలంగాణలో తెలుగు మాతృభాషగా కలిగినవారితోపాటు ఉర్దూ, కన్నడం, మరాఠీ, బెంగాలీ, తమిళంతో పాటు గిరిజన భాషలు మాతృభాషగాగల వారు కూడా నివసిస్తున్నారు. వీరందరూ తెలుగును తప్పనిసరిగా నేర్చుకోవాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం 2018-19 విద్యా సంవత్సరం నుండి రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో తెలుగును విధిగా బోధించడం కోసం 2018 ఏప్రిల్ మాసంలో చట్టాన్ని రూపొందించింది. ఇతర మాధ్యమాలకు చెందిన, ఇతర మాతృభాషల విద్యార్థులను దృష్టిలోపెట్టుకొని సరళమైన తెలుగువాచకాలను రూపొందిస్తున్నది. 2020-21 విద్యా సంవత్సరం కోసం 8వ తరగతి తెలుగువాచకాన్ని 'వెన్నెల-3' పేరుతో రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ రూపొందించింది.

ఈ వాచకం ప్రారంభంలో 6, 7 తరగతుల్లో నేర్చుకున్న వర్ణమాల, సరళపదాలు, గుణింతపదాలు, ద్విత్వ సంయుక్తపదాలు, వాక్యాలు మొ॥ వాటి పునశ్చరణ కోసం సంసిద్ధతా పాఠాలున్నాయి. ఆ తదుపరి 8 పాఠ్యాంశాలను చేర్చారు. ఇవి దేశభక్తి, హాస్యం, ప్రకృతి అందాలు, దివ్యాంగులపట్ల సున్నితత్వం, స్నేహం వంటి ఇతివృత్తాల ఆధారంగా వివిధ ప్రక్రియల్లో పాఠాలున్నాయి. ప్రతి పాఠంలో విద్యార్థులు సాధించాల్సిన సామర్థ్యాలు, అభ్యసనాఫలితాల ఆధారంగా అభ్యాసాలున్నాయి.

ఎనిమిదో తరగతి పూర్తయ్యేసరికి విద్యార్థులు సాధించాల్సిన సామర్థ్యాలు, అభ్యసన ఫలితాల జాబితా ఈ వాచకం మొదట ఉంది. ఇది ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మార్గదర్శిగా ఉంటుంది. ఉపాధ్యాయులు ఈ వాచకాన్ని అర్థవంతంగా, సమర్థంగా ఉపయోగించడానికి వీలుగా 'ఉపాధ్యాయులకు సూచనలు' ఉన్నాయి. ఎనిమిదో తరగతి పూర్తయ్యేసరికి తెలుగులో సొంతంగా, సందర్భోచితంగా ప్రశ్నలకు జవాబులను ఇవ్వగలగాలి. 4, 5 వాక్యాలతో కూడిన పేరాలను రాయగలగాలి. కథలను, గేయాలను ధారాళంగా చదువగలగాలి, అర్థం చేసుకోగలగాలి.

మాతృభాషను బోధించడంకన్నా పిల్లలకు ఇతర భాషను నేర్పడంలోనే ఉపాధ్యాయుల బాధ్యత మరింత ఎక్కువ. కాబట్టి తప్పనిసరిగా పిల్లలచేత విరివిగా మాట్లాడిస్తూ, అవసరమైన బోధనాభ్యసన సామగ్రిని వినియోగించి వీలైనంతమేరకు వాళ్ల మాతృభాషతో అన్వయిస్తూ అర్థమయ్యేట్లు, స్వేచ్ఛగా మాట్లాడే భాషావాతావరణాన్ని కల్పించాలి. అందుబాటులోని బాలసాహిత్యాన్ని పిల్లలచేత చదివించాలి.

ఈ పాఠ్యపుస్తక రూపకల్పనలో పాల్గొన్న సంపాదకమండలి సభ్యులకు ధన్యవాదాలు. దీని రూపకల్పనలో విషయనిపుణులుగా సేవలందించిన భాషావిభాగ సభ్యులకు, పాల్గొన్న ఉపాధ్యాయులు, చిత్రకారులు, డి.టి.పి., లేఔట్ చేసిన వారికి అభినందనలు. ఈ పాఠ్యపుస్తకం భవిష్యత్ అభ్యసనానికి అవసరమైన పాటవాన్ని, సామర్థ్యాలను పెంపొందించడానికి తోడ్పడుతుందని ఆశిస్తున్నాం.

సంచాలకులు

రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాద్.

SCERT, TELANGANA

# ఉపాధ్యాయులకు సూచనలు

- ఈ వాచకాన్ని సమర్థంగా వినియోగించడానికి **"ముందుమాట, పాఠ్యపుస్తకం ద్వారా సాధించాల్సిన సామర్థ్యాలను"** తప్పనిసరిగా చదవాలి.
- పిల్లలకు వర్ణమాల, గుణింతాలు, ఒత్తులు, వాక్యనిర్మాణం వంటి వాటిని పునశ్చరణ కోసం ప్రారంభంలోనే సంసిద్ధతాపాఠాలున్నాయి. వాటిని తప్పకుండా విద్యార్థులతో చేయించండి.
- 116 పీరియళ్ళు దృష్టిలో పెట్టుకొని ఈ వాచకాన్ని రూపొందించారు. సంసిద్ధతా పాఠాల బోధనకు 20 పీరియళ్ళు, పాఠాల బోధనకు సగటున ఒక్కొక్క పాఠానికి 12 పీరియళ్ళు అవసరమవుతాయి.
- సంసిద్ధతా పాఠాలు పూర్తయ్యేసరికి విద్యార్థులందరూ తప్పనిసరిగా చదువడం, రాయడం చేయగలిగేలా అభ్యాసం కల్పించాలి.
- ప్రతీ పాఠం చిత్రంతో ప్రారంభమవుతుంది. సూక్తితో ముగుస్తుంది.
- పాఠం ప్రారంభంలోని 'కింది బొమ్మను చూడండి, మాట్లాడండి, నేపథ్యం / ఉద్దేశం, కవిపరిచయం, విద్యార్థులకు సూచనల్లో ఇచ్చిన అర్థసంగ్రహణ కృత్యాల'కు కలిపి రెండు పీరియళ్ళను వినియోగించుకోవాలి.
- పాఠ్యాంశ విషయంపై చర్చించి అవగాహన కల్పించడానికి పాఠంలోని విషయం నిడివిని బట్టి 2 నుండి 3 పీరియళ్ళ వరకు కేటాయించుకోవాలి.
- **'ఇవిచేయండి'**లో ఇచ్చిన అభ్యాసాలకు మిగతా 7 పీరియళ్ళను వినియోగించాలి.
- పాఠం ప్రారంభంలో ఇచ్చిన **'కింది బొమ్మను చూడండి, మాట్లాడండి'** ఉన్ముఖీకరణకు సంబంధించినది. దీనిని పూర్తి తరగతి కృత్యంగా నిర్వహించాలి.
- పాఠం ఉద్దేశం / నేపథ్యం, పాఠ్యభాగ వివరాలు, కవిపరిచయంలోని అంశాలను విద్యార్థులతో చదివించి చర్చించాలి.
- **'విద్యార్థులకు సూచనలు'**లోని కృత్యాలను వ్యక్తిగత, జట్టు, పూర్తి తరగతి కృత్యాలుగా నిర్వహించాలి. తరగతి గదిలో తప్పనిసరిగా నిఘంటువులను అందుబాటులో ఉంచాలి.
- పాఠంలోని విషయం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడానికి చర్చాపద్ధతి, ప్రశ్నోత్తర పద్ధతి, కథాకథనం, ప్రదర్శనా పద్ధతి, నాటకీకరణ వంటి పద్ధతులను ఆయాపాఠాల స్వభావాన్నిబట్టి ఉపయోగించాలి.
- **'ఇవిచేయండి'**లోని అభ్యాసాలు విద్యార్థుల భాషా సామర్థ్యాలను పెంపొందించడానికి ఉద్దేశించినవి. వీటిని విద్యార్థులే సొంతంగా చేసేలా చూడాలి.
- ఒక్కొక్క అభ్యాసానికి ఒక పీరియడ్ చొప్పున కేటాయించారు. కాబట్టి ఆయా పీరియళ్ళలో వాటిని ఎలా రాయాలో విద్యార్థులకు అవగాహన కల్పించాలి. ఇందుకోసం పిల్లలతో చర్చ నిర్వహించాలి. ఆ తరువాత సొంతంగా రాయమనాలి. విద్యార్థులు రాసిన అంశాలను పరిశీలించి సరిదిద్దాలి.
- పాఠం పూర్తి కావడమంటే **'కింది బొమ్మను చూడండి'** అనే ఉన్ముఖీకరణ అంశంతో మొదలుకొని పాఠం చివర ఇచ్చిన సూక్తివరకు అన్ని అంశాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించి అవగాహన కల్పించాలి. అభ్యసనాఫలితాలను సాధించాలి. ఇందుకనుగుణంగా ఉపాధ్యాయులు తయారుకావాలి.
- నిర్మాణాత్మక మూల్యాంకనం కోసం విద్యార్థుల స్థాయికనుగుణంగా ప్రాజెక్టుపనులను రూపొందించి ఇవ్వాలి.

SCERT, TELANGANA

- ఉపాధ్యాయులు వార్షిక, పాఠ్య ప్రణాళికలు రూపొందించుకోవాలి. అన్ని పాఠాలను దృష్టిలో పెట్టుకొని వార్షిక ప్రణాళికను, ఒక్కో పాఠం కోసం పాఠ్య ప్రణాళికను రాసుకోవాలి.
- వార్షిక ప్రణాళికలో కింది అంశాలుంటాయి.

  1) తరగతి  2) సబ్జెక్టు  3) అవసరమైన పీరియళ్ళ సంఖ్య

  4) విద్యాసంవత్సరం పూర్తయ్యేసరికి సాధించాల్సిన సామర్థ్యాలు

  5) మాసాలవారీగా పాఠాల విభజన

| మాసం పేరు | బోధించే పాఠం | అవసరమైన కాలాంశాలు | అవసరమైన వనరులు / సామగ్రి | నిర్వహించాల్సిన కార్యక్రమాలు / సి.సి.ఇ. |
|---|---|---|---|---|
| | | | | |

  6) ఉపాధ్యాయుడి ప్రతిస్పందనలు  7) ప్రధానోపాధ్యాయుని సలహాలు, సూచనలు

- ఒక పాఠాన్ని దృష్టిలో పెట్టుకుని పాఠ్యప్రణాళికను కింది విధంగా రూపొందించుకోవాలి.

  1) పాఠం పేరు  2) అవసరమైన పీరియళ్ళ సంఖ్య  3) పాఠం ద్వారా సాధించాల్సిన సామర్థ్యాలు

  4) పీరియళ్ళ వారీగా విభజన

| కాలాంశం సంఖ్య | బోధనాంశం | బోధన వ్యూహం | సామగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| | | | | |

  5) ఉపాధ్యాయుడి తయారీ, అదనపు సమాచారసేకరణ  6) ఉపాధ్యాయుడి ప్రతిస్పందనలు

- ప్రతి పీరియడ్‌లో భాషాబోధనను కింది సోపానాల ప్రకారం నిర్వహించాలి. అవి–

  **I. ఉపోద్ఘాతం** : పలకరింపు, ఉన్ముఖీకరణ, శీర్షికా ప్రకటన, ఉద్దేశం, కవిపరిచయం లేదా పలకరింపు, పునశ్చరణ

  **II. పాఠ్యాంశబోధన చర్చ – అవగాహన** : విద్యార్థుల బాహ్య పఠనం, ఉపాధ్యాయులు ఆదర్శ పఠనం, మౌనపఠనం, అర్థసంగ్రహణం, పాఠ్యాంశ విషయంపై చర్చ – అవగాహన, సామర్థ్యాల సాధన.

  **III. పిల్లల అవగాహన – పరిశీలన – మూల్యాంకనం.**

- భాషాబోధనను పాఠ్యపుస్తకాలకే పరిమితం చేయరాదు. పాఠశాల గ్రంథాలయాన్ని, అంతర్జాలాన్ని (ఇంటర్నెట్), సంచికలు, వార్తాపత్రికలు, బాలసాహిత్యం వంటివి ఉపయోగించుకునేలా చూడాలి.
- తరగతి గదిలో విద్యార్థులు స్వేచ్ఛగా మాట్లాడడం, ప్రశ్నించే వాతావరణాన్ని కల్పించాలి.
- తరగతి గదిలో భాషావాతావరణాన్ని కల్పించడానికి అవసరమైన నిఘంటువులు, కవుల జీవితచరిత్రలు, దృశ్యశ్రవణ సామగ్రి వంటివి సమకూర్చుకొని వినియోగించాలి.
- పాఠశాలలో భాషాభివృద్ధికి దోహదపడే కార్యకలాపాలు, భాషామేళాలు, భాషోత్సవాలు, బాలకవిసమ్మేళనాలు, వక్తృత్వ, వ్యాసరచన పోటీలు, వార్షికోత్సవాలు వంటివి నిర్వహించాలి.
- విద్యార్థులు రాసిన సృజనాత్మక అంశాలను సంకలనం చేసి తరగతి గదిలో ప్రదర్శించాలి.

SCERT, TELANGANA

# ఎనిమిదో తరగతి పూర్తయ్యేసరికి సాధించాల్సిన సామర్థ్యాలు, అభ్యసనాఫలితాలు

**I. వినడం – ఆలోచించి మాట్లాడడం**

- గేయాల్ని అభినయంతో పాడగలగాలి.
- విన్న, చదివిన అంశాలను అర్థం చేసుకోవాలి.
- తెలిసిన వాటి గురించి చెప్పగలగాలి.
- తెలిసిన కథలు, పద్య భావాలు, పాఠ్యభాగ సారాంశాలను సొంతమాటల్లో చెప్పగలగాలి.

**II. ధారాళంగా చదువడం, అర్థం చేసుకోవడం**

- కథలు, గేయాలు, గేయకథ, లేఖ, సంభాషణలు మొదలగు వాటిని ధారాళంగా చదువాలి, అర్థంచేసుకోవాలి.
- తారుమారైన గేయపాదాలను సరిచేయగలగాలి.
- భావాలకు తగిన పద్యపాదాలను, గేయపాదాలను గుర్తించగలగాలి.
- పరిచిత, అపరిచిత గద్యం లేదా గేయాలు / పద్యాలు చదివి ప్రశ్నలకు జవాబులు రాయగలగాలి. తప్పొప్పులను గుర్తించగలగాలి.

**III. స్వీయరచన**

- తెలిసిన వాటి గురించి సొంతమాటల్లో రాయగలగాలి.
- ప్రశ్నలకు జవాబులను తప్పుల్లేకుండా సొంతంగా రాయగలగాలి.

**IV. సృజనాత్మకత / ప్రశంస**

- పాఠం / చిత్రం ఆధారంగా సంభాషణలు రాయగలగాలి.
- తెలిసిన అంశం గురించి చిన్న చిన్న కథలు రాయగలగాలి.
- తెలిసిన అంశం గురించి చిన్న చిన్న లేఖలు రాయగలగాలి.
- పాఠం ఆధారంగా చిన్న చిన్న సూక్తులు / మంచిమాటలు రాయగలగాలి.
- అభినందనలు తెలపడానికి గ్రీటింగ్ కార్డులు వంటివి రూపొందించగలగాలి.

**V. పదజాలం**

- పదాలకు అర్థాలు, పర్యాయపదాలను రాయగలగాలి.
- ఇచ్చిన పదాలతో సొంతవాక్యాలను రాయగలగాలి.
- ప్రకృతికి వికృతిపదాలు, వికృతికి ప్రకృతిపదాలను రాయగలగాలి.
- దైనందిన జీవితంలో సందర్భోచితంగా సరైన పదాలను వినియోగించగలగాలి.

**VI. భాషను గురించి తెలుసుకుందాం**

- అచ్చులు, హల్లులు, హ్రస్వాలు, దీర్ఘాలు, అల్పప్రాణాలు, మహాప్రాణాలు, భాషాభాగాలు, లింగాలు, వచనాలు మొదలగువాటిని అర్థం చేసుకోవాలి, గుర్తించగలగాలి.

SCERT, TELANGANA

# విషయసూచిక

## 8వ తరగతి

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | | పాఠ్యాంశాలు | | | |
| క్ర.సం. | పాఠం పేరు | కవి/రచయిత | ఇతివృత్తం | ప్రక్రియ | మాసం | పుట |
| | సంసిద్ధతా పాఠాలు 1 – 6 | | పునశ్చరణ | | జూన్, జూలై | 2 |
| 1. | చదువుదాం | డా॥ దాశరథి కృష్ణమాచార్యులు | దేశభక్తి | గేయం | ఆగస్టు | 12 |
| 2. | మూర్ఖులు | | హాస్యం | కథ | సెప్టెంబరు | 22 |
| 3. | పాప పలుకులు | ఆవంత్స సోమసుందర్ | ప్రకృతి అందాలు | గేయం | అక్టోబరు | 32 |
| 4. | స్ఫూర్తి | | దివ్యాంగులపట్ల సున్నితత్వం | లేఖ | నవంబరు | 40 |
| 5. | శతక సుధ | వివిధ శతక కవులు | నైతిక విలువలు | శతక పద్యం | నవంబరు | 48 |
| 6. | వరహాలవాన | | మానవతా విలువలు | సంభాషణ | డిసెంబరు | 58 |
| 7. | సింహం – గాడిద | ఉత్పల సత్యనారాయణాచార్య | జీవన విలువలు | గేయకథ | జనవరి | 68 |
| 8. | బాల్యమిత్రులు | డా॥ ఇరివెంటి కృష్ణమూర్తి | స్నేహం గొప్పతనం | కథ | ఫిబ్రవరి | 78 |

పదవిజ్ఞానం - 87

SCERT , TELANGANA

సంసిద్ధత పాఠం-1

# వర్ణమాల

కింది వర్ణమాల పట్టికను చూడండి. అక్షరాలను చదువండి.

## అచ్చులు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ | ౠ | ఌ | ౡ |
| ఎ | ఏ | ఐ | ఒ | ఓ | ఔ | ఁ | ం | ః | |

## హల్లులు

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| క | ఖ | గ | ఘ | ఙ | | | | | | |
| చ | ౘ | ఛ | జ | ౙ | ఝ | ఞ | | | | |
| ట | ఠ | డ | ఢ | ణ | | | | | | |
| త | థ | ద | ధ | న | | | | | | |
| ప | ఫ | బ | భ | మ | | | | | | |
| య | ర | ల | వ | శ | ష | స | హ | ళ | క్ష | ఱ |

SCERT, TELANGANA



**ఇలా చేయండి**

- ఎరుపు రంగులోని అక్షరాలను పలుకండి.
- నీలి రంగులోని అక్షరాలను పలుకండి, ఎరుపు రంగు, గులాబి రంగు అక్షరాల తేడాలను గమనిస్తూ పలుకండి.
- వర్ణమాలతో ఏర్పడే రెండక్షరాలు, మూడక్షరాల పదాలు చెప్పండి. రాయండి.
- వర్ణమాలలోని అక్షరాల ఆధారంగా కింద తెలిపిన విధంగా పదాలు చెప్పండి. రాయండి. ఉదా: కమల జడ, వనజ పలక

సంసిద్ధత పాఠం-2

# గుణింతాల పట్టిక

| అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ | ఎ | ఏ | ఐ | ఒ | ఓ | ఔ | అం | అః |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ✓ | ా | ి | ీ | ు | ూ | ృ | ె | ే | ై | ొ | ో | ౌ | ం | ః |
| క | కా | కి | కీ | కు | కూ | కృ | కె | కే | కై | కొ | కో | కౌ | కం | కః |
| గ | గా | గి | గీ | గు | గూ | గృ | గె | గే | గై | గొ | గో | గౌ | గం | గః |
| చ | చా | చి | చీ | చు | చూ | చృ | చె | చే | చై | చొ | చో | చౌ | చం | చః |
| జ | జా | జి | జీ | జు | జూ | జృ | జె | జే | జై | జొ | జో | జౌ | జం | జః |
| ట | టా | టి | టీ | టు | టూ | టృ | టె | టే | టై | టొ | టో | టౌ | టం | టః |
| డ | డా | డి | డీ | డు | డూ | డృ | డె | డే | డై | డొ | డో | డౌ | డం | డః |
| ణ | ణా | ణి | ణీ | ణు | ణూ | ణృ | ణె | ణే | ణై | ణొ | ణో | ణౌ | ణం | ణః |
| త | తా | తి | తీ | తు | తూ | తృ | తె | తే | తై | తొ | తో | తౌ | తం | తః |
| ద | దా | ది | దీ | దు | దూ | దృ | దె | దే | దై | దొ | దో | దౌ | దం | దః |
| న | నా | ని | నీ | ను | నూ | నృ | నె | నే | నై | నొ | నో | నౌ | నం | నః |
| ప | పా | పి | పీ | పు | పూ | పృ | పె | పే | పై | పొ | పో | పౌ | పం | పః |
| బ | బా | బి | బీ | బు | బూ | బృ | బె | బే | బై | బొ | బో | బౌ | బం | బః |
| మ | మా | మి | మీ | ము | మూ | మృ | మె | మే | మై | మొ | మో | మౌ | మం | మః |
| య | యా | యి | యీ | యు | యూ | యృ | యె | యే | యై | యొ | యో | యౌ | యం | యః |
| ర | రా | రి | రీ | రు | రూ | రృ | రె | రే | రై | రొ | రో | రౌ | రం | రః |
| ల | లా | లి | లీ | లు | లూ | లృ | లె | లే | లై | లొ | లో | లౌ | లం | లః |
| వ | వా | వి | వీ | వు | వూ | వృ | వె | వే | వై | వొ | వో | వౌ | వం | వః |
| శ | శా | శి | శీ | శు | శూ | శృ | శె | శే | శై | శొ | శో | శౌ | శం | శః |
| ష | షా | షి | షీ | షు | షూ | షృ | షె | షే | షై | షొ | షో | షౌ | షం | షః |
| స | సా | సి | సీ | సు | సూ | సృ | సె | సే | సై | సొ | సో | సౌ | సం | సః |
| హ | హా | హి | హీ | హు | హూ | హృ | హె | హే | హై | హొ | హో | హౌ | హం | హః |
| ళ | ళా | ళి | ళీ | ళు | ళూ | ళృ | ళె | ళే | ళై | ళొ | ళో | ళౌ | ళం | ళః |
| క్ష | క్షా | క్షి | క్షీ | క్షు | క్షూ | క్షృ | క్షె | క్షే | క్షై | క్షొ | క్షో | క్షౌ | క్షం | క్షః |

SCERT, TELANGANA

# గుణింతాల పదాలు చదువండి

పలుకండి, చదువండి.

| గుణింతం | | పదాలు | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| అ | ✓ | క | గ | చ | జ | ట | డ | త | ద | న |
| ఆ | ా | కాయ | గాలం | చాలా | జామ | టాటా | డాబా | తాత | దానం | నావ |
| ఇ | ి | కిటికి | గిలక | చివర | జింక | | డింగరి | తిలకం | దివిటి | నిజం |
| ఈ | ీ | కీలు | గీత | చీర | జీడి | టీకా | డీలా | తీగ | దీపం | నీడ |
| ఉ | ు | కుండ | గుడి | చురుకు | రాజు | కాటు | శివుడు | తురుము | దురద | నుదురు |
| ఊ | ూ | కూజా | గూడు | చూరు | జూలు | టూకి | గూడు | తూము | దూరం | నూరు |
| ఋ | ృ | కృప | గృహం | | | | | తృణం | దృఢం | నృపుడు |
| ఎ | ె | కెరటం | గెలుపు | చెరుకు | జెండా | టెంక | దండెం | తెలుపు | పెరుగు | నెల |
| ఏ | ే | కేక | గేదె | చేను | జేబు | టేకు | డేగ | తేలు | దేవుడు | నేల |
| ఐ | ై | కైక | గైరి | చైనా | జైనులు | టైరు | డైరీ | తైలం | దైవం | నైజం |
| ఒ | ొ | కొడుకు | గొడుగు | చొరవ | జొన్న | | డొంక | తొందర | దొర | నొసలు |
| ఓ | ో | కోడలు | గోడ | చోటు | జోల | టోపి | డోలు | తోట | దోస | నోరు |
| ఔ | ౌ | కౌలు | గౌరి | చౌక | జౌళి | టౌను | డౌటు | తౌడు | దౌడు | నౌక |
| ం | ం | కంప | గంప | చందనం | జంట | టంకం | డంబం | తంగేడు | దండ | నంది |

SCERT, TELANGANA

## పదాలు

| ప | బ | మ | య | ర | ల | వ | శ | స | హ | ళ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| పాట | బాట | మామ | యాగం | రాగం | లాభం | వాన | శాపం | సాగరం | హారం | భళా |
| పిలక | బిరడా | మిరప | హాయి | రింగు | లింగం | వింత | శిరం | సిగ | హిమం | తాళి |
| పీట | బీర | మీగడ | | కిరీటం | లీల | వీథి | శీతలం | సీసా | హీనం | ఖాళీ |
| పులుపు | బురద | మునుగు | యువత | రుచి | కాలు | ఆవు | శునకం | సుధ | హుండి | తళుకు |
| పూలు | బూర | మూర | మయూరం | రూపం | లాలూచి | మావూరు | శూలం | సూది | హూనం | |
| పృథివి | బృందం | మృగం | | | | వృక్షం | శృంగం | సృజన | హృదయం | |
| పెరుగు | బెరడు | మెడ | పోయెను | రెండు | లెంప | వెదురు | శెట్టి | సెలవు | హెచ్చు | |
| పేరు | బేరం | మేడ | సెలయేరు | రేగు | లేత | వేరు | శేషం | సేరు | హేమం | కళేబరం |
| పైసలు | బైరాగి | మైదాకు | సరియైన | రైతు | మేలైన | వైరం | శైలి | సైకిలు | హైమ | |
| పొగరు | బొంగరం | మొసలి | | రొద | లొసుగు | | శొంఠి | సొగసు | హొయలు | |
| పోరు | బోనం | మోసం | యోగి | రోకలి | లోటు | | శోభ | సోమరి | హోరు | కాళోజి |
| పౌరుడు | బౌద్ధం | మౌనం | యౌవనం | రౌతు | లౌకికం | | శౌరి | సౌధం | హౌరా | |
| పంది | బంతి | మంద | యంత్రం | రంపం | లంక | వంద | శంఖం | సంత | హంస | తాళం |



SCERT, TELANGANA

అ) కింది పదాలను చదువండి. వాటిలోని గుణింతాక్షరాలను చార్టులో గుర్తించండి.

| | | | |
|---|---|---|---|
| మామిడికాయ | గీతలంగి | చకినాలు | మూకుడు |
| చెరుకుగడ | తేనెటీగ | కొంగమెడ | కోతితోక |
| మైదాకు | గుడిగోపురం | సైకిలుటైరు | యాదగిరి |

ఆ) గుణింతాల పట్టిక (చార్టు) ఆధారంగా పదాలు తయారుచేయండి. వాటిని కింది పట్టికలో రాయండి.

| రెండక్షరాల పదాలు | మూడక్షరాల పదాలు | నాలుగక్షరాల పదాలు |
|---|---|---|
| | | |

ఇ) కింది వాక్యాలను చదువండి.

1) నేను రోజూ బడికివెళతాను.

2) మేము అందరం కలిసిమెలిసి ఉంటాం.

3) రోజూ ఆకుకూరలు, కూరగాయలు తినాలి.

4) మనం ఆటలు ఆడుదాం, పాటలు పాడుదాం.

5) ఒకరికి ఒకరం సహాయం చేసుకోవాలి.

6) అందరం ఆనందంగా బతుకాలి.







SCERT, TELANGANA

# హల్లులు - ఒత్తులు

సంసిద్ధతా పాఠం-3

## I. చదువడం

అ) కింది బొమ్మలను చూడండి. వాటి పేర్లు చదువండి. ఒత్తు అక్షరాన్ని, ఒత్తు గుర్తును రాయండి.

| బొమ్మ | పదం | ఒత్తు అక్షరం రాయండి | ఒత్తును రాయండి |
|---|---|---|---|
|  | కుక్క | ________ | ________ |
|  | మొగ్గ | ________ | ________ |
|  | పుచ్చకాయ | ________ | ________ |
|  | గజ్జెలు | ________ | ________ |
|  | చెట్టు | ________ | ________ |
|  | లడ్డు | ________ | ________ |
|  | కన్ను | ________ | ________ |
|  | కప్ప | ________ | ________ |
|  | మబ్బులు | ________ | ________ |
|  | బొమ్మ | ________ | ________ |
|  | ఉయ్యాల | ________ | ________ |
|  | గుర్రం | ________ | ________ |
|  | జల్లెడ | ________ | ________ |
|  | కవ్వం | ________ | ________ |
|  | బస్సు | ________ | ________ |

SCERT, TELANGANA


ఆ) కింది ఒత్తు పదాలను చదువండి. ఒత్తు అక్షరం కింద గీతగీయండి.

| | | | | |
|---|---|---|---|---|
| చుక్కలు | పిట్టలు | అన్నం | ఉయ్యాల | నిశ్శబ్దం |
| మొగ్గలు | గడ్డపార | కప్పలు | గుర్రం | బస్సులు |
| కచ్చడం | విత్తనం | దబ్బనం | బెల్లం | పళ్ళెం |
| సజ్జలు | అద్దం | బొమ్మలు | గవ్వలు | మల్లెమొగ్గలు |

ఇ) మీరు విన్న, మీకు తెలిసిన ఒత్తున్న పదాలను కింది పట్టికలో రాయండి.

| ్క | ్గ | ్ప | ్త | ్మ | ్న | ్ల |
|---|---|---|---|---|---|---|
| | | | | | | |
| | | | | | | |
| | | | | | | |


ఈ) కింది చిత్రాలకు పేర్లు రాయండి.



ఉ) కింది బొమ్మల ఆధారంగా వాక్యాలను రాయండి.





SCERT, TELANGANA




విద్యార్థుల వికాసానికి ప్రభుత్వ కానుక

సంసిద్ధతా పాఠం-4

# ఇల్లు

బొమ్మను చూడండి. దాని గురించి మాట్లాడండి.



SCERT TELANGANA





- బొమ్మ ఆధారంగా పదాలు రాయండి.

_______________ _______________ _______________

_______________ _______________ _______________

సంసిద్ధత పాఠం-5

# బడితోట

**బొమ్మను చూడండి. దాని గురించి మాట్లాడండి.**



SCERT TELANGANA

**ఇలా చేయండి**



◆ బొమ్మ ఆధారంగా వాక్యాలు రాయండి.

______________________________

______________________________

______________________________



విద్యార్థుల వికాసానికి ప్రభుత్వ కానుక

# దుకాణం

**బొమ్మను చూడండి. దాని గురించి మాట్లాడండి.**



**ఇలా చేయండి**



- బొమ్మ ఆధారంగా పేరా రాయండి.

_______________________________________

_______________________________________

_______________________________________

# 1. చదువుదాం

– డా॥ దాశరథి కృష్ణమాచార్యులు

కింది బొమ్మను చూడండి, మాట్లాడండి.



**ప్రశ్నలు**

1. పై బొమ్మలో ఎవరెవరు ఉన్నారు?
2. వారు ఏం చేస్తున్నారు?

**పాఠం ఉద్దేశం**

సమాజంలో మనుషులు ఎలా మెలగాలో తెలుపడమే ఈ పాఠం ఉద్దేశం.

SCERT TELANGANA

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం 'గేయ' ప్రక్రియకు చెందినది. లయబద్ధంగా పాడటానికి అనువుగా ఉండేది గేయం. ఈ గేయాన్ని డా॥ దాశరథి కృష్ణమాచార్యులు రచించాడు.

## కవి పరిచయం



మహాకవి దాశరథి కృష్ణమాచార్యులు మహబూబాబాద్ జిల్లాలోని చిన్న గూడూరు గ్రామంలో జన్మించాడు. అగ్నిధార, రుద్రవీణ మున్నగు రచనలు చేసాడు. ఎన్నో గేయాలు, సినిమా పాటలు రాసాడు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును అందుకున్నాడు. ఈయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చివరి 'ఆస్థానకవి'.

SCERT TELANGANA

## విద్యార్థులకు సూచనలు

- గేయం పాడేటప్పుడు శ్రద్ధగా వినండి. మీరూ పాడండి. గేయ సారాంశాన్ని వినండి.
- గేయాన్ని చదవండి. ఇప్పటివరకు మీరు తెలుసుకొన్న విషయాలు గేయంలో ఉన్నాయో లేవో చెప్పండి.
- పాఠం చదవండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి. ఆ పదాలకు అర్థాలను పదపట్టిక / నిఘంటువు చూసి లేదా ఉపాధ్యాయుడిని అడిగి తెలుసుకొండి.



# I

చదువుదాం వ్రాయుదాం
సాధనాలు చేయుదాం
దేశాన్ని రక్షించగ
కాసెబోసి నడుద్దాం

దేశమంత ఒక్కటనీ
ధైర్యంగా పలుకుదాం
ఏకముగా శత్రువును
ఎదిరింపగ నిలుద్దాం!

కులాలనీ మతాలనీ
కొట్లాటలు మానుదాం
సమష్టిగా దేశాన్ని
చక్కజేయ బూనుదాం

**ఆలోచించండి - చెప్పండి**

1. చదువుకోవటం వల్ల కలిగే లాభాలు ఏవి?



SCERT, TELANGANA

## II

చంద్రమండలానికేగి
చంద్రుణ్ణే చూచొద్దాం
సూర్య మండలాని కేగి
సూర్యున్నే చూచొద్దాం

హింసలనే వదులుదాం
అహింసనే వరింతాం
గాంధీజీ చెప్పినట్టి
కరుణ మాట విందాం

లోకాన్నే మార్చేతాం
శోకాలను తుడిచేతాం
కరువు కాటకాలు లేని
కాలాలను వెతుకుదాం



**ఆలోచించండి - చెప్పండి**

1. అహింస అంటే ఏమిటి?



SCERT TELANGANA

# ఇవి చేయండి

## I వినడం - ఆలోచించి మాట్లాడడం

అ) గేయాన్ని రాగంతో పాడండి.

ఆ) ఈ గేయం ద్వారా మీరేమి తెలుసుకొన్నారు?

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**అ) కింది గేయపంక్తులు తారుమారైనవి. వాటిని సరిచేసి రాయండి.**

దేశాన్ని రక్షించగ ________________

చదువుదాం వ్రాయుదాం ________________

కాసెబోసి నడుద్దాం ________________

సాధనాలు చేయుదాం ________________

**ఆ) కింది భావాలను తెలిపే వాక్యాలు గేయంలో గుర్తించండి. వాటిని రాయండి.**

I

1) దేశాన్ని కాపాడటానికి సిద్ధం అవుదాం.

________________

2) అందరూ కలిసి శత్రువును ఎదిరించాలి.

________________

3) హింసను విడనాడి, అహింసను ఆచరించాలి.

________________

**ఇ) "వ్రాయుదాం - చేయుదాం" వంటివి మరికొన్ని గేయంలో ఉన్నవి. వాటిని గేయంలో వెతికి రాయండి.**

1) ________________

2) ________________

3) ________________

4) ________________

SCERT, TELANGANA



విద్యార్థుల వికాసానికి ప్రభుత్వ కానుక

## III స్వీయరచన

**అ) కింది ప్రశ్నలకు మూడేసి వాక్యాల్లో జవాబులు రాయండి.**

1) కరువు కాటకాలు లేకపోవడం అంటే ఏమిటి?

2) అహింసా మార్గంలో ఎందుకు నడవాలి?

**ఆ) కింది ప్రశ్నకు ఆరు వాక్యాల్లో జవాబు రాయండి.**

1) గేయ సారాంశాన్ని సొంతమాటల్లో రాయండి.

SCERT, TELANGANA

## IV సృజనాత్మకత

అ) పాఠం ఆధారంగా మనం అలవర్చుకోవల్సిన మంచి విషయాలను సూక్తులుగా రాయండి.

## V పదజాలం

అ) కింది వాక్యాలలో గీత గీసిన పదాలకు అర్థాలు రాయండి.

1) సైనికులు మన దేశాన్ని రక్షించుచున్నారు. ( )

A) పోగొట్టు B) కాపాడు

C) పొగుడు D) ప్రార్థించు

2) బడి ఆవరణను బాలబాలికలు సమష్టిగా కృషిచేసి శుభ్రపరిచారు. ( )

A) కలిసి B) పోట్లాడి

C) మాట్లాడు D) విడిపోయి

3) బాధలతో శోకించే వారిని ఆదుకోవాలి. ( )

A) సంతోషించు B) ప్రేమించు

C) దుఃఖించు D) కోపించు

4) రాకెట్ తయారుచేయడానికి అనేక సాధనాలు కావాలి. ( )

A) పువ్వులు B) కాయలు

C) పరికరాలు D) ఆకులు

SCERT, TELANGANA

ఆ) కింది పదాలతో సొంతవాక్యాలను రాయండి.


1) ధైర్యం

_______________

2) శోకం

_______________

ఇ) కింది బొమ్మను చూడండి. లోపలి అక్షరంతో బయటి పదాలను కలిపి కొత్త పదాలను రాయండి. వాటితో సొంత వాక్యాలు రాయండి.




ఉదా: **అహింస** – బుద్ధుడు అహింసను బోధించాడు.

_______________

_______________

_______________

_______________

_______________

_______________

## VI భాషను గురించి తెలుసుకుందాం!

(అ) "అమల మంచి బాలిక" ....... ఇది ఒక వాక్యం.

"అమల" – ఇది ఒక పదం.

దీంట్లో | అ | | మ | | ల | అక్షరాలు ఉన్నవి.

వాక్యం కొన్ని పదాలతో ఏర్పడుతుంది. పదాలు కొన్ని అక్షరాలతో ఏర్పడుతాయి. మనం పలికే ధ్వనులకు గుర్తులను ఏర్పరుచుకున్నాం. ఈ గుర్తులనే అక్షరాలు అంటాం. ఆ అక్షరాలన్నిటిని కలిపి "వర్ణమాల" అంటున్నాం. వర్ణమాలలో 'అ' నుంచి 'ఔ' వరకు గల అక్షరాలను 'అచ్చులు' అంటారు. ఁ, ం, ః లను ఉభయాక్షరాలు అంటారు.

'క' నుండి 'ఱ' వరకు గల అక్షరాలను 'హల్లులు' అంటారు.

SCERT, TELANGANA

(ఆ) కింది పదాలు చదువండి. అచ్చులతో మొదలయ్యే పదాలు, హల్లులతో మొదలయ్యే పదాలు వేరు చేసి కింది పట్టికలో రాయండి.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ఒక | అర | గద | ఆట | జడ | కల | ఇల |
| ఉడుత | రమ | ఈగ | ఐదు | ఊడ | ఏనుగు | ఉలవ |
| లత | జయ | తల | ఓడ | ఇందిర | వల | నగ |
| ఔషధం | ఎలుక | గదువ | ఇగురు | బండ | చలి | తవ్వ |

| అచ్చులతో మొదలయ్యే పదాలు | | హల్లులతో మొదలయ్యే పదాలు | |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |
| | | | |

SCERT TELANGANA

## నేనివి చేయగలనా?

1) గేయం గురించి సొంతమాటల్లో చెప్పగలను. ఔను / కాదు

2) తారుమారైన గేయ పంక్తులను సరిచేసి రాయగలను. ఔను / కాదు

3) గేయ సారాంశాన్ని సొంతమాటల్లో రాయగలను. ఔను / కాదు

4) పాఠం ఆధారంగా మంచి మాటలు / సూక్తులను రాయగలను. ఔను / కాదు

**సూక్తి**

జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ.


(కన్నతల్లి, పుట్టినదేశం స్వర్గం కంటే గొప్పవి.)



విద్యార్థుల వికాసానికి ప్రభుత్వ కానుక

# పిట్ట - పతంగి






SCERT, TELANGANA

# ౨. మూర్ఖులు

కింది బొమ్మను చూడండి, మాట్లాడండి.



**ప్రశ్నలు**

1. బొమ్మలో ఎవరెవరు ఉన్నారు?
2. గాడిద మీద అలా ఎందుకు కూర్చున్నాడు?
3. అటువంటి వాళ్ళను ఏమంటారు?

**పాఠం ఉద్దేశం**

అనవసరమైన ఆలోచనలతో, పనులతో సమయాన్ని వ్యర్థం చేసుకోవద్దని చెప్పడం ఈ పాఠం ఉద్దేశం.

**విద్యార్థులకు సూచనలు**

- కథను శ్రద్ధగా వినండి.
- కథను చదువండి. ఇప్పటివరకు మీరు తెలుసుకొన్న విషయాలు కథలో ఉన్నాయో లేవో చెప్పండి.
- కథను స్వంతమాటల్లో చెప్పండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి. ఆ పదాలకు అర్థాలను పదపట్టిక / నిఘంటువు చూసి లేదా ఉపాధ్యాయుడిని అడిగి తెలుసుకొండి.



SCERT, TELANGANA

## I

అనగనగా ఒక రాజు. అతనికి ఒక తెలివైన మంత్రి. ఒకసారి రాజుకు ఒక ఆలోచన వచ్చింది. తన రాజ్యంలోని మూర్ఖుల వివరాలు తెలుసుకోవాలి అనుకున్నాడు.


ఈ విషయం సభలో చెప్పి, వివరాలు ఎవరు తెస్తారో చెప్పమన్నాడు. ఎవరూ ముందుకు రాలేదు. దానితో, "మంత్రిగారు! మన రాజ్యంలో మీరే అందరికంటే తెలివైనవారు. కాబట్టి మీరే ఈ పనిచేయాలి" అన్నాడు. దానికి మంత్రి "సరే ప్రభూ! నాకు కొంత సమయం కావాలి" అన్నాడు.

రోజులు, వారాలు, నెలలు గడుస్తున్నాయి. రాజు అడుగుతూనే ఉన్నాడు. మంత్రి "వెతుకుతున్నాను ప్రభూ!" అంటున్నాడు. "ఇన్ని రోజులైనా దొరకలేదంటే నా రాజ్యంలో మూర్ఖులు లేరేమో" అని రాజు మనసులో సంతోషించాడు.

కొంతకాలం తరువాత, మంత్రి "ఐదుగురు మూర్ఖులు దొరికారు ప్రభూ! వారిని రేపు సభలో ప్రవేశపెడుతాను" అన్నాడు.

**ఆలోచించండి - చెప్పండి**

1. తెలివైనవారు అని ఎవరిని అంటారు?



SCERT, TELANGANA

## II

మరుసటి రోజు సభలోకి ముగ్గురు వచ్చారు. రాజు ఒక్కొక్కరి గురించి చెప్పమన్నాడు.

“మహారాజా! నేను కట్టెలు కొడుతుంటే పట్టుకు వచ్చారు” అని మొదటివాడు అన్నాడు. “ఏంటి మంత్రిగారు?” అని అడిగాడు రాజు. “అవును ప్రభూ! తాను కూర్చున్న కొమ్మను తానే నరుకుతున్నాడు” అన్నాడు మంత్రి.





SCERT TELANGANA

“నువ్వు?” అన్నాడు రాజు రెండోవాడిని. “రాజా! నేను గడ్డిమోపు మోస్తుంటే పట్టుకు వచ్చారు” అన్నాడు. “అవును ప్రభూ! గడ్డిమోపు మోస్తూ తన బక్కచిక్కిన గుర్రంపై వస్తున్నాడు. గడ్డిమోపును గుర్రంపై పెట్టవచ్చు కదా అంటే.. ‘నన్ను, గడ్డిమోపును ఇద్దరినీ మోయలేదు. కాబట్టి నేను మోస్తున్నాను, నన్ను గుర్రం మోస్తున్నదని అంటున్నాడు’ అన్నాడు మంత్రి.

"మరి నువ్వు!" అన్నాడు రాజు మూడోవాడితో - "రాజా! పోగొట్టుకొన్న ఉంగరాన్ని వెతుకుతుంటే పట్టుకువచ్చారు" అన్నాడు మూడోవాడు. "అవును ప్రభూ! చీకటిలో పోగొట్టుకొన్న ఉంగరాన్ని వీధి దీపం కింద వెతుకుతున్నాడు. పైగా వెలుతురులోనే కనిపిస్తుంది కదా! అంటున్నాడు" అన్నాడు మంత్రి.



**ఆలోచించండి - చెప్పండి**

1. ముగ్గురు ఎలాంటి వారు?

## III

"నాలుగోవాడు, ఐదోవాడు ఎక్కడ!" అడిగాడు రాజు. "నాలుగో వ్యక్తి మీరే ప్రభూ! ఐదోవాడిని నేను" అన్నాడు మంత్రి. రాజు వెంటనే కోపంతో "ఏం మాట్లాడుతున్నారో తెలుస్తుందా?" అని గద్దించాడు.

"ఎన్నో ముఖ్యమైన పనులు విడిచిపెట్టి, మూర్ఖులను ఏరి తీసుకొని రమ్మనడం మూర్ఖత్వమే కదా! మహారాజా!" అని మంత్రి అన్నాడు. "సరే! మరి నీవు?" అని ప్రశ్నించాడు రాజు.

"సరైన సలహాలు ఇవ్వాల్సిన మంత్రిని నేను! ఈ పని కోసం ఆరు నెలలు సమయం వృథా చేయడం తెలివితక్కువపనే కదా! అందుకే అందరికంటే పెద్ద మూర్ఖుడిని నేనే" అన్నాడు మంత్రి.

నిజాన్ని నిర్భయంగా వివరించిన మంత్రిని రాజు అభినందించాడు.

**ఆలోచించండి - చెప్పండి**

1. రాజు, మంత్రి నిజంగానే మూర్ఖులేనా? ఎందుకో చెప్పండి.

SCERT, TELANGANA

# ఇవి చేయండి

## I వినడం - ఆలోచించి మాట్లాడడం

అ) ఈ కథను మీ సొంతమాటల్లో చెప్పండి.

ఆ) రాజు, మంత్రి ఇద్దరిలో ఎవరు ఎక్కువ తెలివిగలవారు? ఎందుకు?

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**అ) కింది వాక్యాలను ఎవరు ఎవరితో అన్నారు?**

1) మన రాజ్యంలో మీరే అందరికంటే తెలివైనవారు. ________

2) ఐదుగురు మూర్ఖులు దొరికారు ప్రభూ! ________

3) మహారాజా! నేను కట్టెలు కొడుతుంటే పట్టుకువచ్చారు. ________

4) సరైన సలహాలు ఇవ్వాల్సిన మంత్రిని నేను ________

**ఆ) కింది పేరాను చదువండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.**

I "నువ్వు?" అన్నాడు రాజు రెండోవాడిని. "రాజా! నేను గడ్డిమోపు మోస్తుంటే పట్టుకు వచ్చారు" అన్నాడు. "అవును ప్రభూ! గడ్డిమోపు మోస్తూ తన బక్కచిక్కిన గుర్రంపై వస్తున్నాడు. గడ్డిమోపు గుర్రంపై పెట్టవచ్చు కదా అంటే.. 'నన్ను, గడ్డిమోపును ఇద్దరినీ మోయలేదు. కాబట్టి నేను మోస్తున్నాను, నన్ను గుర్రం మోస్తున్నదని అంటున్నాడు' అన్నాడు మంత్రి.

1) గడ్డిమోపును ఎవరు మోస్తున్నారు?

________

2) గుర్రం ఎట్లా ఉంది?

________

3) గుర్రం ఎవరెవరిని మోస్తున్నది?

________

4) పేరాలో రాజు పలికిన మాటలు రాయండి.

________

5) మంత్రి రెండో మూర్ఖునితో పలికిన మాటలు రాయండి.

________

SCERT, TELANGANA

## III స్వీయరచన

**అ) కింది ప్రశ్నలకు మూడేసి వాక్యాలల్లో జవాబులు రాయండి.**

1) మూర్ఖులు అని ఎవరిని అంటారు?

2) సమయం వృథా ఎందుకు చేయకూడదు?

**ఆ) కింది ప్రశ్నకు ఆరు వాక్యాల్లో జవాబు రాయండి.**

1) కథలో మంత్రి చేసింది సరైన పనేనా? ఎందుకు?

SCERT, TELANGANA

## IV సృజనాత్మకత

అ) పాఠంలోని 7వ పేరా ఆధారంగా సంభాషణలు రాయండి.

## V పదజాలం

అ) కింది వాక్యాలలో గీత గీసిన పదాలకు సరైన అర్థాలు గుర్తించండి.

1) పూలతోటలోని పూలను చూసి తోటమాలి సంతోషించాడు. ( )

A) బాధపడ్డాడు B) విసుక్కున్నాడు C) ఆనందించాడు

2) అల్లరి చేసిన రాజును తాతయ్య గద్దించాడు. ( )

A) మందలించాడు B) అనుమానిస్తున్నాడు C) సహాయం చేశాడు

3) నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలి. ( )

A) దుబారా B) తక్కువ C) ఎక్కువ

4) తప్పుచేయని వారు నిర్భయంగా ఉంటారు. ( )

A) భయం లేకుండా B) భయంతో C) ఆనందంతో

SCERT, TELANGANA

అ) కింది వాటిలో సరైన వాక్యాలను (✓) తో తప్పుగా ఉన్న వాక్యాలను (✗) తో గుర్తించండి.

1) వేకువ జామున లేవాలి. ( )

2) ఇతరుల వస్తువులను మనం వాడుకోవచ్చు. ( )

3) ఇతరులతో కలసిమెలసి ఉండాల్సిన అవసరం లేదు. ( )

4) ఇతరులకు చేతనైన సహాయం చేయాలి. ( )

5) నిజాయితీగా ఉండడం అలవర్చుకోవాలి. ( )

ఇ) కింది పదాలతో సొంతవాక్యాలు రాయండి.

1) సమయం : ______

2) మూర్ఖులు : ______

3) ఒక్కచిక్కిన : ______

4) సలహాలు : ______

## VI భాషను గురించి తెలుసుకుందాం!

అ) కింది పదాలను చదవండి. గీతగీసిన అక్షరాల మధ్య ఉన్న తేడాను గమనిస్తూ, స్పష్టంగా పలకండి.


అటక - ఆట

ఇల - ఈగ

ఉడత - ఊయల

ఎలుక - ఏతం

ఒకటి - ఓడ





పై పదాలలో అక్షరాలు చదివారు కదా! అచ్చులలో పొట్టిగా పలికే వాటిని **'హ్రస్వాలు'** అని, దీర్ఘం తీసి పలికే వాటిని **'దీర్ఘాలు'** అని అంటారు.



SCERT, TELANGANA

ఆ) కింది పట్టికలోని హ్రస్వ అక్షరాలు గుర్తించి, వాటికి '◯' చుట్టండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| ల | కి | ను | ఆ | జా | బూ |
| పా | స | ఢ | ఐ | చీ | వ |
| హ | శ | ఈ | అ | ర | జ |
| ష | ఓ | మే | ఘ | ఊ | ఏ |

ఇ) పాఠం చదువండి. పాఠంలోని హ్రస్వ అక్షరంతో మొదలయ్యే పదాలు రాయండి.

______________________ ______________________

______________________ ______________________

______________________ ______________________

## నేనివి చేయగలనా?

1) కథను సొంతమాటల్లో చెప్పగలను. ఔను / కాదు

2) పరిచిత పేరాను చదివి ప్రశ్నలకు జవాబులు రాయగలను. ఔను / కాదు

3) కథ ఆధారంగా ఇచ్చిన ప్రశ్నలకు ఆలోచించి సొంతంగా జవాబులు రాయగలను. ఔను / కాదు

4) పాఠంలోని పేరా ఆధారంగా సంభాషణలు రాయగలను. ఔను / కాదు

**సూక్తి**

సత్ప్రవర్తన వల్లనే దుఃఖం నశిస్తుంది.

సుఖం వృద్ధి చెందుతుంది.

SCERT, TELANGANA



విద్యార్థుల వికాసానికి ప్రభుత్వ కానుక





**చదువు - ఆనందించు**

# అమ్మ

అమ్మ మనకు దైవమురా!
అమ్మ ప్రేమ రూపమురా!
అమ్మవంటి దేవత ఈ
అవనిలోన లేదురా!

తన రక్తము పోసి మనను
కనిపెంచునురా!
తీపికథలు చెప్పిబువ్వ
తినిపించునురా!

అమ్మపిలుపులో ఎంతో
కమ్మదనం ఉందిరా!
అమ్మ పలుకు మాటల్లో
అమృతమే చిందురా!

జోలపాట పాడి
ఉయ్యాల లూపురా!
లాలిపాట పాడి
నిదుర బుచ్చురా!


"బాలగేయాలు – వేముగంటి నరసింహాచార్యులు"

SCERT, TELANGANA

# 3. పాప పలుకులు

- ఆవంత్స సోమసుందర్

కింది బొమ్మను చూడండి, మాట్లాడండి.



**ప్రశ్నలు**

1. చిత్రాన్ని చూడండి. చిత్రంలో ఎవరెవరున్నారు?
2. పాప ఏం మాట్లాడుతూ ఉండవచ్చు?
3. చిన్న పిల్లలు వేటిని ఇష్టపడతారు?

**పాఠం ఉద్దేశం**

మనసుకు ఉల్లాసం కలిగించే పిల్లల మాటలు, చుక్కలు, ప్రకృతి వీటిని తెలియజేయడమే పాఠం ఉద్దేశం.

SCERT, TELANGANA

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం గేయప్రక్రియకు చెందినది. ఈ గేయం ఆవంత్స సోమసుందర్ రాసిన 'పసిడి రథం' పుస్తకం లోనిది.

## కవి పరిచయం


ఆవంత్స సోమసుందర్ తూర్పు గోదావరి జిల్లా శంఖవరం గ్రామంలో జన్మించాడు. ఈయన ప్రముఖ అభ్యుదయకవి. వజ్రాయుధం, కాహళి, గోదావరి జల ప్రళయం, మేఘరంజని, మిణుగురులు లాంటి అనేక రచనలు చేశాడు.

SCERT TELANGANA

## విద్యార్థులకు సూచనలు

- గేయాన్ని పాడేటప్పుడు శ్రద్ధగా వినండి. మీరూ పాడండి. గేయ సారాంశాన్ని వినండి.
- గేయాన్ని చదువండి. ఇప్పటివరకు మీరు తెలుసుకొన్న విషయాలు గేయంలో ఉన్నాయో లేవో చెప్పండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి. ఆ పదాలకు అర్థాలను పదపట్టిక / నిఘంటువు చూసి లేదా ఉపాధ్యాయుడిని అడిగి తెలుసుకొండి.

పాప నోటిలో ఎన్నో మాటలు
గలగల లాడాయి...
ఆకాశంలో ఎన్నో చుక్కలు
మిలమిల లాడాయి...
ఏటినీటిలో ఎన్నో చేపలు
తళతళ మన్నాయి...
చెట్టు కొమ్మలో ఎన్నో పిట్టలు
కిలకిల మన్నాయి...
మల్లె తీగలో ఎన్నో పువ్వులు
ఘుమ ఘుమ లాడాయి...
మంచి హృదయములు మంచి గుణాలకు
జలజల మంటాయి...
మంచి మనసులో మంచి తలంపులు
కలకల మంటాయి...



**ఆలోచించండి - చెప్పండి**

1. మంచి గుణాలు అని వేటిని అంటారు?

SCERT, TELANGANA

# ఇవి చేయండి

## I వినడం - ఆలోచించి మాట్లాడడం

అ) గేయాన్ని రాగంతో పాడండి.

ఆ) ఈ గేయం యొక్క సారాంశాన్ని సొంతమాటల్లో చెప్పండి.

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

అ) పాఠం చదువండి. పాఠంలో మిలమిల, తళతళ... వంటి పదాలున్నవి కదా! వాటి కింద గీత గీయండి.

ఆ) కింది పదాలను వరుసక్రమంలో జతపరచండి. జతపరచిన వాటిని కలిపి కింద రాయండి.

| | |
|---|---|
| ఆకాశంలో చుక్కలు | కిలకిలమన్నాయి |
| ఏటినీటిలో చేపలు | గలగలలాడాయి |
| చెట్టుకొమ్మలో పిట్టలు | తళతళమన్నాయి |
| పాప నోటిలో మాటలు | మిలమిలలాడాయి |

1) ______________________________

2) ______________________________

3) ______________________________

4) ______________________________

ఇ) కింది గేయాన్ని చదువండి. ప్రశ్నలకు జవాబులు రాయండి..

I ఏనుగు ఏనుగు నల్లన

ఏనుగు కొమ్ములు తెల్లన

ఏనుగు మీద రాముడు

ఎంతో చక్కని దేవుడు!

SCERT, TELANGANA

1) గేయంలో దేని గురించి ఉన్నది?

2) ఏనుగు ఏ రంగులో ఉన్నది?

3) ఏనుగు మీద ఎవరు ఉన్నారు?

4) ఏనుగు కొమ్ము ఏ రంగులో ఉన్నది?

5) చక్కని దేవుడు ఎవరు?

## III స్వీయరచన

**అ) కింది ప్రశ్నలకు మూడేసి వాక్యాలలో జవాబులు రాయండి.**

1) మీకు ఏ పువ్వంటే ఇష్టం? ఎందుకు?

2) మంచి తలంపులు అంటే ఏమిటి?

SCERT, TELANGANA

ఆ) కింది ప్రశ్నకు ఆరు వాక్యాలలో జవాబు రాయండి.

1) విద్యార్థులుగా మీరు అలవర్చుకోవాల్సిన మంచి గుణాలు ఏవి? వీటిని ఎందుకు అలవర్చుకోవాలి?

## IV సృజనాత్మకత

ఆ) కింది గేయాన్ని పొడిగించండి.

పిట్టలు పిట్టలు పిట్టలు

చిట్టిపొట్టి

## V పదజాలం

అ) కింది వాక్యాలు చదువండి. ఒకే అర్థం వచ్చే పదాలను గుర్తించి కింది ఖాళీలలో రాయండి.

1) ఆకాశంలో నక్షత్రాలు మిలమిల మెరుస్తున్నాయి. ఆ చుక్కలను లెక్కించడం ఎవరి తరం కాదు. ఆ తారల మెరుపులు ఎంతో అందంగా ఉన్నాయి.

2) రామయ్య అందరూ మంచిగా ఉండాలనుకొంటాడు. అందరికి మేలు చేస్తాడు. అందరి హితం కోరేవాడు కాబట్టే గొప్పవాడు.



SCERT, TELANGANA

3) ఆకాశంలో సూర్యుడు ఉన్నాడు. నింగిలో పక్షులు ఎగురుతున్నాయి. గగనంలో విమానం సాగుతున్నది.

__________ __________ __________

**ఆ) 'మల్లెపూలు ఘుమ ఘుమ లాడాయి' అని తెలుసుకున్నారు కదా! కింది పదాలతో వాక్యాలు రాయండి.**

1) కిలకిల : ____________________

2) కలకల : ____________________

3) తళతళ : ____________________

4) మిలమిల : ____________________

5) గలగల : ____________________

## VI భాషను గురించి తెలుసుకుందాం!

**అ) కింది పదాలను చదువండి. గీత గీసిన అక్షరాలను స్పష్టంగా పలుకండి.**

| | | | | |
|---|---|---|---|---|
| క | ఖ | కలం | - | శంఖం |
| గ | ఘ | గంట | - | ఘంటం |
| చ | ఛ | చలం | - | పింఛం |
| జ | ఝ | జలం | - | ఝషం |
| ట | ఠ | కటకం | - | కంఠం |
| డ | ఢ | డమరు | - | ఢంకా |
| త | థ | తబల | - | కథ |
| ద | ధ | దయ | - | ధర |
| ప | ఫ | పలక | - | ఫలం |
| బ | భ | బండ | - | భజన |



SCERT, TELANGANA

ఆ) ముందు పేజీలోని పదాలలో గీత గీసిన అక్షరాలను పలకడంలో తేడాను చెప్పండి.

**“క, గ, చ, జ, ట, డ, త, ద, ప, బ”** వంటి అక్షరాలను తేలికగా పలుకుతాం.

ఇట్లా తేలికగా పలికే అక్షరాలను **“అల్ప ప్రాణాక్షరాలు”** అంటారు.

**“ఖ, ఘ, ఛ, ఝ, ఠ, ఢ, థ , ధ, ఫ, భ ”** వంటి అక్షరాలను ఒత్తి పలుకుతాం. ఇట్లా పలికే వాటిని **“మహా ప్రాణాక్షరాలు”** అంటారు.

ఇ) 1వ పాఠం, 2వ పాఠం చదువండి. మహా ప్రాణాక్షరాలు ఉన్న పదాలు గుర్తించి, రాయండి.

| 1వ పాఠం | 2వ పాఠం |
|---|---|
| | |
| | |
| | |
| | |

SCERT, TELANGANA

## నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1) | గేయసారాంశాన్ని సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2) | అపరిచిత చిన్న గేయాన్ని చదివి ప్రశ్నలకు జవాబులు రాయగలను. | ఔను / కాదు |
| 3) | ఇష్టమైన వాటి గురించి, అలవర్చుకోవలసిన గుణాల గురించి సొంతమాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4) | గేయాన్ని పొడిగించగలను. | ఔను / కాదు |




ప్రకృతి మనకు గాలి, నీరు, ఆహారం,
అందం, ఆనందాన్ని ఇస్తున్నది.
ఆ ప్రకృతిని కాపాడుకోవడం
మన బాధ్యత.

# 4. స్ఫూర్తి

**కింది బొమ్మను చూడండి, మాట్లాడండి.**



**ప్రశ్నలు**

1. పై బొమ్మలో మీరు ఏమి గమనించారు?
2. ఆమె గొప్పతనం ఏమిటి?

**పాఠం ఉద్దేశం**

వైకల్యాన్ని అధిగమించిన వ్యక్తులు సాధించిన విజయాల గురించి తెలుపుతూ, లేఖా రచనను పరిచయం చేయడం ఈ పాఠం ఉద్దేశం.

SCERT TELANGANA



విద్యార్థుల వికాసానికి ప్రభుత్వ కానుక

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం 'లేఖా రచన' ప్రక్రియకు చెందినది.

### విద్యార్థులకు సూచనలు

- కళ్ళు లేనివారు ఎలా పనిచేస్తారు? ఎలా చదువుతారో చర్చించండి.
- ఇప్పటివరకు మీరు చర్చించిన విషయాలు పాఠంలో ఉన్నాయో లేవో చెప్పండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి. ఆ పదాలకు అర్థాలను పదపట్టిక / నిఘంటువు చూసి లేదా ఉపాధ్యాయుడిని అడిగి తెలుసుకొండి.

SCERT, TELANGANA

హన్మకొండ,

తేది : 26-08-2019.



ప్రియమైన సలీమాకు,

నమస్కారం. ఇక్కడ మేము క్షేమం. నువ్వు క్షేమంగా ఉన్నావని అనుకుంటున్నాను.

చాలా రోజులుగా నీకు ఒక గొప్ప వ్యక్తిని గురించి చెప్పాలి అనుకుంటున్నాను. ఆమె మా సాంఘికశాస్త్రం బోధించే స్వాతి టీచర్. ఆమెకు రెండు కళ్ళు కనిపించవు.



నమ్మశక్యంగా లేదు కదూ! ఎవరి సహాయం లేకుండానే మా తరగతికి వస్తుంది. మొదట మేము కూడా ఆశ్చర్యపోయాం. తనకు కనిపించకపోయినా ఎలా వచ్చింది! అని. అదే అడిగితే, ఎక్కడికైనా వెళ్ళగలనని, పనులు చేసుకోగలనని చెప్పింది.





SCERT, TELANGANA

మరి ఎలా చదువుకున్నారని అడిగాం. దానికి, "అమ్మ, నాన్న, మిత్రులు చదివి వినిపించేవారు. వాటిని విని అర్థం చేసుకొని, తిరిగి చెప్పే దానిని" అన్నారు. "మరి రాయడం ఎలా?" అని అడిగాం. పరీక్షలో జవాబులు చెబుతుంటే సహాయకులు రాసేవారు. అలా పరీక్షలలో పాసయ్యాను" అని చెప్పారు.

అంధులపాలిట "బ్రెయిలీ లిపి" గొప్ప వరమని తెలిపింది. బ్రెయిలీ కూడా అంధుడేనని, చదువడంలో కలిగే ఇబ్బందిని తొలగించేందుకు కష్టపడి లిపిని కనుగొన్నాడని చెప్పింది. బ్రెయిలీ లాగే వైకల్యాన్ని గెలిచి విజయం సాధించిన వారి గురించి ఆసక్తిగా చెప్పేది. ఏ అవయవమూ పనిచేయని స్టీఫెన్ హాకింగ్ విశ్వరహస్యాలను కనుగొన్న విధం వివరిస్తుంటే మా ఆశ్చర్యానికి అంతేలేదు. అలాగే పవర్‌లిఫ్టర్ రాజేందర్ సింగ్, సంగీత దర్శకుడు రవీంద్రజైన్, పెట్టుడు పాదాలతో నాట్యం చేసే సుధాచంద్రన్ మొదలైన వారందరూ శారీరక వైకల్యం ఉన్నవారే! అయినా పట్టుదలతో తమను తాము నిరూపించుకున్నారు.

ఈ గొప్పవారి గురించి తెలుసుకున్న తరువాత అందరిలాగే వైకల్యంగల ఎవరైనా ఏదైనా సాధించగలరని చెప్పవచ్చు. వైకల్యం ఉన్నవారిపై చూపాల్సింది సానుభూతి కాదు. వారిని గౌరవించడం, ప్రోత్సహించడం వంటి విషయాలను మా స్వాతి టీచర్ ద్వారా తెలుసుకున్నాం.

అప్పటి నుండి మా టీచర్ అంటే మాకు మరింత ఇష్టం, గౌరవం పెరిగింది. అప్పుడప్పుడు వారి ఇంటికి కూడా వెళ్ళి వస్తున్నాం.

కష్టపడకపోవడం, నేర్చుకోకపోవడం, ప్రయత్నం చేయకపోవడమే అసలైన వైకల్యాలని తెలుసుకున్నాం.

నువ్వు సెలవుల్లో వచ్చినప్పుడు మా స్వాతి టీచర్‌ను పరిచయం చేస్తాను. మీ పెద్దలకు నమస్కారాలు తెలుపగలవు. తిరిగి ఉత్తరం రాయగలవు. ఎదురు చూస్తుంటాను.

| | |
|---|---|
| చిరునామా | ఇట్లు |
| సలీమా, | నీ మిత్రురాలు |
| 2-1-11, | కరుణ |
| చర్లపల్లి, | |
| వరంగల్ (రూరల్). | |

SCERT, TELANGANA

# ఇవి చేయండి

## I వినడం - ఆలోచించి మాట్లాడడం

అ) అంగవైకల్యం ఉన్నవారిని దివ్యాంగులు అని అంటున్నారు. మీకు తెల్సిన దివ్యాంగుల గురించి చెప్పండి. వారి గొప్పతనం ఏమిటో తెలుపండి.

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**అ) పాఠం ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1) ఉత్తరం రాసింది ఎవరు? జ. ______________

2) ఉత్తరం రాసిన తేది ఏమిటి? జ. ______________

3) ఉత్తరం ఎక్కడి నుండి రాసారు? జ. ______________

4) ఎవరి గురించి ఉత్తరం రాసింది? జ. ______________

5) అసలైన వైకల్యం అంటే ఏమిటని రాసింది? జ. ______________

**ఆ) కింది పేరాను చదువండి. 'ఎవరు, ఏమి, ఏమిటి? ఎలా?, వచ్చేలా ప్రశ్నలు తయారుచేయండి. వాటికి ఒక పదంలో జవాబు రాయండి.**

స్వాతి టీచర్ - 'బ్రెయిలీ లాగే వైకల్యాన్ని గెలిచి విజయం సాధించిన వారి గురించి ఆసక్తిగా చెప్పేది. ఏ అవయవమూ పనిచేయని స్టీఫెన్ హాకింగ్ విశ్వరహస్యాలను తెలిపిన విధం వివరిస్తుంటే మా ఆశ్చర్యానికి అంతేలేదు. అలాగే పవర్‌లిఫ్టర్ రాజేందర్ సింగ్, సంగీత దర్శకుడు రవీంద్రజైన్, పెట్టుడు పాదాలతో నాట్యం చేసే సుధాచంద్రన్ మొదలైన వారందరూ శారీరక వైకల్యం ఉన్నవారే. అయినా పట్టుదలతో తమను తాము నిరూపించుకున్నారు.'

1) ______________ జ: ______________

2) ______________ జ: ______________

3) ______________ జ: ______________

4) ______________ జ: ______________

5) ______________ జ: ______________

SCERT, TELANGANA

## III స్వీయరచన

అ) కింది ప్రశ్నలకు మూడేసి వాక్యాలలో జవాబులు రాయండి.

1) స్వాతి టీచర్ అంటే ఎందుకు గౌరవం పెరిగింది?

2) వైకల్యం ఉన్నవారితో మనం ఎలా ఉండాలి?

ఆ) కింది ప్రశ్నకు ఆరు వాక్యాల్లో జవాబు రాయండి.

1) 'వైకల్యం ఉన్నవారందరూ చాలా గొప్పవారు" దీనిని సమర్థిస్తూ రాయండి.

SCERT, TELANGANA

## IV సృజనాత్మకత

అ) మీకు నచ్చిన టీచర్ గురించి మీ మిత్రునికి లేఖ రాయండి.

## V పదజాలం

అ) కింది వాక్యాలలో గీతగీసిన పదాలకు సరైన అర్థం గుర్తించండి.

1) గొప్పవారి జీవితం నుండి స్ఫూర్తి పొందాలి. (ప్రశంస, ప్రేరణ)

2) మంచి రాగం కోసం బాగా సాధన చేయాలి. (అభ్యాసం, ఆరంభం)

3) మనలోని కోపాన్ని తొలగించుకోవాలి. అది మన శత్రువు. (కాపాడుకోవాలి, తీసివేయాలి)

4) ఆపదలో ఉన్న వారిని సానుభూతితో ఆదరించాలి. (దయ, కోపం)

ఆ) కింది పదాలను ఉపయోగించి సొంతవాక్యాలు రాయండి.

1) ఆశ్చర్యం : ____________________

2) ఆసక్తి : ____________________

3) నమ్మశక్యం : ____________________

4) గౌరవం : ____________________

ఇ) కింది పదాల వరుసలో ఒక పదం వేరుగా ఉన్నది. దానిని '◯' తో గుర్తించండి.

1) తూర్పు, లేఖ, పడమర, దక్షిణం

2) బాధ, నొప్పి, దుఃఖం, ఉత్సాహం

3) నది, చెరువు, సరస్సు, బావి

4) ఉపాధ్యాయులు, ఉపాధ్యాయుడు, మామయ్య, విద్యార్థులు

5) వాట్సప్, ఫేస్‌బుక్, ఉత్తరం, ట్విట్టర్

SCERT, TELANGANA



విద్యార్థుల వికాసానికి ప్రభుత్వ కానుక

## VI భాషను గురించి తెలుసుకుందాం!

ఆ) కింది పేరాను చదువండి. గీత గీసిన పదాల నుండి నామవాచకాలను గుర్తించండి.

I రజిత, యాదమ్మ, ప్రవీణ, రాము, రవి, యాకుబ్, జరీనా హైదరాబాద్‌లో జరిగే ప్రపంచ తెలుగు మహాసభలకు వచ్చారు. వీరు ఆదిలాబాదు, ఖమ్మం, కరీంనగర్, వరంగల్లు, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాల నుంచి వచ్చారు. వాళ్ళు మొజంజాహి మార్కెట్‌కు వెళ్ళి సపోటా, అరటి, జామ, బత్తాయి పండ్లను కొన్నారు. అందరు కలిసి ఆ పండ్లను తిన్నారు. వాళ్ళందరూ మంచి స్నేహితులయ్యారు.

గీత గీసిన పదాల్లో వ్యక్తుల పేర్లు, జిల్లాల పేర్లు, పండ్ల పేర్లు ఉన్నాయి కదా! ఇలా వ్యక్తుల, వస్తువుల, ప్రాంతాల పేర్లను తెలిపే వాటిని నామవాచకాలు అంటారు.

**మీకు తెలిసిన మరికొన్ని నామవాచకాలు రాయండి.**

| | | | |
|---|---|---|---|
| ________ | ________ | ________ | ________ |
| ________ | ________ | ________ | ________ |
| ________ | ________ | ________ | ________ |

### నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1) | దివ్యాంగుల గొప్పతనం గురించి సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2) | అపరిచిత పేరాను చదివి ప్రశ్నలను రాయగలను. | ఔను / కాదు |
| 3) | దివ్యాంగుల గొప్పతనం గురించి సమర్థిస్తూ సొంతమాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4) | మిత్రులకు లేఖ రాయగలను. | ఔను / కాదు |

**సూక్తి**


ఆత్మవిశ్వాసం కోల్పోవద్దు.
ఆత్మవిశ్వాసం ఉన్నవారికి లోకంలో అసాధ్యమేదీ లేదు.



SCERT, TELANGANA

# 5. శతక సుధ

కింది బొమ్మను చూడండి, మాట్లాడండి.




SCERT TELANGANA

**ప్రశ్నలు**

1. బొమ్మలో ఎవరెవరున్నారు?
2. ఉపాధ్యాయిని ఏం చెపుతుండవచ్చు? ఊహించండి.
3. ఇట్లాంటి మరికొన్ని మంచి మాటలను పాఠం ద్వారా తెలుసుకొందాం!

**పాఠం ఉద్దేశం**

శతకపద్యాలు సమాజంలోని పోకడలను తెలుపుతాయి. వాటి ఆధారంగా విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందింపజేసి ఉత్తమ పౌరులుగా తయారుజేయడమే ఈ పాఠ్యాంశ ఉద్దేశం.

## పాఠ్యభాగ వివరాలు


ఈ పాఠం శతక ప్రక్రియకు చెందినది. శతకం అంటే నూరు లేదా నూటికిపైగా ఉండే పద్యాలతో ఉండేది. శతకాల్లోని పద్యాలకు 'మకుటాలు' ఉంటాయి. ఈ పాఠంలోని పద్యాలు సుమతి, వేమన, తెలుగు బాల, తెలుగుపూలు శతకాల్లోనివి.

### కవి పరిచయం



(13వ శతాబ్దం)

*ఈ పాఠంలోని 1, 2 పద్యాలు సుమతి శతకంలోనివి. వీటిని రాసింది బద్దెన. ఈయన వేములవాడను పాలించిన చాళుక్యరాజైన భద్రభూపాలునిగా ప్రసిద్ధుడు. ఈయన సుమతీ శతకంతోపాటు 'నీతి శాస్త్రముక్తావళి' అనే గ్రంథాన్ని రాశాడు.*



(17వ శతాబ్దం)

*ఈ పాఠంలోని 3, 4 పద్యాలు వేమన శతకంలోనివి. వీటిని రాసింది వేమన. ప్రజాకవిగా ప్రసిద్ధుడైన వేమన కడప ప్రాంతానికి చెందినవాడు. ఈయన రాసిన పద్యాలు తెలియని తెలుగువారుండరు.*



(04-08-1912
21-06-1992)

*ఈ పాఠంలోని 5వ పద్యం తెలుగుబాల శతకం లోనిది. రాసింది జంధ్యాల పాపయ్యశాస్త్రి. ఈయన గుంటూరు జిల్లా వాసి. కరుణశ్రీ, ఉదయశ్రీ వీరి ప్రసిద్ధ రచనలు.*



(01-05-1925
16-10-1971)

*ఈ పాఠంలోని 6వ పద్యం తెలుగుపూలు శతకంలోనిది. దీనిని రాసింది నార్ల చిరంజీవి. ఈయనది కృష్ణాజిల్లా. ఈయన ఎర్రగులాబీ, తెలుగుపూలు, పేనూ-పెసర చేను లాంటి రచనలు చేశాడు.*

SCERT, TELANGANA

# I



★ తనవారు లేని చోటను
జన వించుక లేనిచోట జగడము చోటన్
అనుమానమైన చోటను
మనుజునకున్ నిలువదగదు మహిలో సుమతీ!



★ వినదగు నెవ్వరు చెప్పిన
వినినంతనె వేగపడక వివరింపదగున్
కనికల్ల నిజము తెలిసిన
మనుజుడెపో నీతిపరుడు మహిలో సుమతీ!

**ఆలోచించండి - చెప్పండి**

1. పై పద్యాలను కంఠస్థం చేయండి, భావం చెప్పండి.


# II

తల్లిదండ్రి మీద దయలేని పుత్రుండు
పుట్టనేమి? వాడు గిట్టనేమి?
పుట్టలోని చెదలు పుట్టదా? గిట్టదా?
విశ్వదాభిరామ వినురవేమ!



SCERT, TELANGANA

వేరు పురుగు చేరి వృక్షంబు చెరచును
చీడ పురుగు చేరి చెట్టు చెరచు
కుత్సితుండు చేరి గుణవంతు చెరచురా!
విశ్వదాభిరామ వినురవేమ!



**ఆలోచించండి - చెప్పండి**

1. పై పద్యాలను కంఠస్థం చేయండి, భావం చెప్పండి.

## III



తనకు తగని పిచ్చిపనులకు పోనేల
అడుసు త్రొక్కి కాలు కడుగుటేల?
కోతి మేకు పీకి కోల్పోయె ప్రాణాలు
లలిత సుగుణ జాల! తెలుగు బాల!

చదువురాని వాని జనులు మెచ్చరు సుమ్ము
చదువునేర్చువాని జగము మెచ్చు
దేశకాల గతులు తెలియగా వచ్చును
తెలియు మంచి చెడ్డ తెలుగు బిడ్డ!



**ఆలోచించండి - చెప్పండి**

1. పై పద్యాలను కంఠస్థం చేయండి, భావం చెప్పండి.

SCERT, TELANGANA

## భావాలు

1. ఓ బుద్ధిమంతుడా! తనవారు లేనిచోట, మాట చెల్లుబడి కానిచోట, తగవులాడుకునే చోట, అనుమానం ఉన్నచోట మనిషి ఉండకూడదు.

2. ఓ బుద్ధిమంతుడా! ఎవ్వరు చెప్పినా వినాలి. విన్నవెంటనే తొందరపడకుండా బాగా పరిశీలన చేయాలి. అలా పరిశీలించి అది నిజమో, అబద్ధమో తెలుసుకున్న మనిషే నీతిపరుడు.

3. తల్లిదండ్రుల మీద ప్రేమలేని కొడుకు పుట్టినా ఒక్కటే! చచ్చినా ఒక్కటే! పుట్టలోపల చెదలు పుడ్తుంది, చస్తుంది. అట్లాగే తల్లిదండ్రుల మీద ప్రేమలేని కొడుకు పుట్టలోని చెదలుతో సమానం.

4. వేరుకు పట్టిన పురుగు చెట్టును తెలియకుండా పాడుచేస్తుంది. చీడపురుగు అతి తొందరగా చెట్టును నశింపజేస్తుంది. అలాగే మంచివాడిని చేరిన చెడ్డవాడు అతడిని కూడా చెడగొడతాడు.

5. ఒక వడ్రంగి చెక్క మొద్దును చీల్చడానికి పెద్ద మేకును దించాడు. చెక్కమొద్దు సగం చీలింది. పనిని మధ్యలో వదిలి వడ్రంగి అన్నం తినడానికి వెళ్ళాడు. ఇంతలో ఒక కోతి అక్కడికి వచ్చి ఆడుతూ మొద్దుపై కూచుంది. దాని తోక చీలిక మధ్యలోకి వెళ్ళింది. ఊరికే కూర్చోక ఆ కోతి మేకును పీకింది. దాని తోక ఆ మొద్దు చీలికలో చిక్కుకుపోయింది. ఆ బాధతో కోతి విలవిలలాడుతూ చనిపోయింది. తనకు తగని పనులకు ఎవ్వరైనా పోకూడదు. బురదను తొక్కుటెందుకు? కాలు కడిగేదెందుకు? ఎవరి హద్దుల్లో వారుంటే మంచిది.

6. ఓ తెలుగు బిడ్డ! చదువురాని వాడిని ఎవ్వరూ మెచ్చుకోరు. చదువుకుంటున్న వాడిని అందరూ మెచ్చుకుంటారు. చదువుకోవడంవల్ల దేశకాలాలకు సంబంధించిన విషయాలన్నీ తెలుస్తాయి. అంతేకాదు ఏది మంచి? ఏది చెడు? అనేవి తెలుస్తాయి.

SCERT, TELANGANA

## ఇవి చేయండి

### I వినడం - ఆలోచించి మాట్లాడడం

అ) పాఠంలోని పద్యాలను శతక పద్యాలంటారు కదా? ఇలాంటి పద్యాలను ఎందుకు నేర్చుకోవాలి?

ఆ) శతక పద్యాల వల్ల తెలుసుకున్న నీతులను చెప్పండి.



విద్యార్థుల వికాసానికి ప్రభుత్వ కానుక

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**అ) కింది భావాలను తెలిపే పద్యపాదాలను పాఠంలో గుర్తించి రాయండి.**

1) విన్నవెంటనే తొందర పడకుండా బాగా పరిశీలన చేయాలి.

______________________

2) అనుమానం ఉన్నచోట మనిషి ఉండకూడదు.

______________________

3) వేరు పురుగు చెట్టును పాడుచేస్తుంది.

______________________

4) చదువుకుంటున్న వాణ్ణి అందరూ మెచ్చుకుంటారు.

______________________

**ఆ) కింది పద్యాన్ని చదివి ఖాళీలు పూరించండి.**

ఉపకారికి నుపకారము
విపరీతము గాదు సేయ వివరింపంగా
అపకారికి నుపకారము
నెపమెన్నక సేయువాడు నేర్పరి సుమతీ!

1) ______________ కి ఉపకారం చేయడం విపరీతం కాదు.

2) అపకారం చేసిన వారికి కూడా ______________ చేయాలి.

3) ఈ పద్యానికి మకుటం ______________.

4) ఈ పద్యం ______________ శతకం లోనిది.

SCERT, TELANGANA

## III స్వీయరచన

**అ) కింది ప్రశ్నలకు మూడేసి వాక్యాలలో జవాబులు రాయండి.**

1) మనిషి ఎలాంటి ప్రదేశాలలో ఉండకూడదు? ఎందుకు?

2) 'నీతి పరుడు' అని ఎవరిని అంటాం?

**ఆ) కింది ప్రశ్నకు ఆరు వాక్యాల్లో జవాబు రాయండి.**

1) శతక పద్యాలలోని గొప్పదనం ఏమిటి? వీటివల్ల కలిగే మేలు ఏమిటి?

SCERT, TELANGANA

## IV సృజనాత్మకత

అ) పాఠంలోని ఐదవ పద్యం ఆధారంగా కథను సొంతమాటల్లో రాయండి.

## V పదజాలం

అ) ఒకే అర్థం వచ్చే పదాలను పర్యాయపదాలు అంటారు. కింది వాక్యాలలో ఒకే అర్థం వచ్చే పదాల కింద గీత గీయండి.

1) ఈ భూమిపైన ఎన్నో జీవరాశులు ఉన్నాయి. వివిధ రసాయనాలు వాడటంవల్ల ధరణి కలుషితం అవుతున్నది. ఈ వసుధను మనం కాపాడుకోవాలి.

2) అబద్ధాలాడటం మహాపాపం. కల్లలాడేవాడు మోసకారి.

3) బురదలో పుట్టినా తామరాకుకు అడుసు అంటదు.

4) ఎవ్వరితో జగడం పెట్టుకోవద్దు. కొట్లాట అందరినీ దూరం చేస్తుంది.

5) అనుమానం వచ్చినపుడు ఉపాధ్యాయుడిని అడిగితే సందేహం తీరుతుంది.

ఆ) కింది వాక్యాల్లో గీత గీసిన పదాలకు అర్థాలు రాయండి.

1) మనుజుడిలో మంచితనం ఉండాలి.

మనుజులు = ______________________

2) పుట్టిన ప్రతిజీవి గిట్టక తప్పదు.

గిట్టడం = ______________________

3) కుత్సితునితో స్నేహం పనికిరాదు.

కుత్సితుడు = ______________________

4) అడుసు త్రొక్కినప్పుడు కాళ్లు కడుగుకోవాల్సిందే.

అడుసు = ______________________

5) ఈ జగము నందు మంచిని పెంచాలి.

జగము = ______________________



SCERT, TELANGANA

ఇ) కింది పదాలను జంట పదాలు అంటారు. ఇట్లాంటి పదాలు మరికొన్ని రాయండి.

ఉదా: మంచి - చెడూ ముందు - వెనుకా

______ ______

______ ______

______ ______

______ ______

______ ______

## VI భాషను గురించి తెలుసుకుందాం!

అ) కింది వాక్యాలు చదువండి. గీత గీసిన పదాలను గమనించండి.

1) గణేశ్ మైదానానికి వెళ్ళాడు. అతడు ఆటలు ఆడాడు.

2) అరుణ వంట చేస్తుంది. ఆమె బొమ్మలు కూడా గీస్తుంది.

3) తాత పూజ చేశాడు. ఆయన ప్రసాదం ఇచ్చాడు.

4) సురేశ్, మంజుల, శారద కలిసి బజారుకు వెళ్ళారు. వాళ్ళు అక్కడ నోటు పుస్తకాలు కొన్నారు.

5) ఆవు గడ్డి మేసింది. అది పాలు ఇచ్చింది.

ఇప్పుడు ఈ వాక్యాల ఆధారంగా కింది పట్టిక పూరించండి.

| వాక్యం | పేరు (నామవాచకం) | పేరుకు బదులుగా వాడిన మాట |
|---|---|---|
| 1 | గణేశ్ | అతడు |
| 2 | ______ | ఆమె |
| 3 | ______ | ______ |
| 4 | సురేశ్, మంజుల, శారద | ______ |
| 5 | ______ | అది |

SCERT, TELANGANA



విద్యార్థుల వికాసానికి ప్రభుత్వ కానుక

పక్కపేజీలోని పట్టిక ద్వారా పేర్లకు లేదా నామవాచకాలకు బదులుగా వాడే పదాలు అదే అర్థాన్ని ఇస్తున్నాయని తెలుసుకున్నారు కదా! ఇట్లా నామవాచకాలకు బదులుగా వాడే పదాలను **"సర్వనామాలు"** అంటారు.

ఆయన, అతడు, ఆమె, వారు, ఈయన, ఇతడు, ఈమె, వీరు, అది, అవి,

ఇది, ఇవి, నేను, మేము / మనము, నీవు, మీరు ఇవన్నీ సర్వనామాలే!

**ఆ) కింది వాక్యాలలోని ఖాళీలను సరైన సర్వనామ పదాలతో పూరించండి.**

1) అబ్దుల్‌కలాం గొప్ప శాస్త్రవేత్త. ____________ మన దేశానికి రాష్ట్రపతి అయ్యాడు.

2) రవి, రాణి, రాము మంచి స్నేహితులు. ____________ ముగ్గురు కలిసి సర్కస్‌కు వెళ్ళారు.

3) మామిడికాయలు పుల్లగా ఉంటాయి. ____________ పండితే తియ్యగా అవుతాయి.

4) హరిత సినిమాకు వెళ్ళింది. అక్కడ ____________కు గీత కలిసింది.

5) నవీన్ ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. ____________ రోజూ కథల పుస్తకాలు చదువుతున్నాడు.

6) రాకేశ్! ____________ ఊరి నుండి ఎప్పుడు వచ్చావు?

## నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1) | శతక పద్యాలవల్ల తెలుసుకున్న నీతులను చెప్పగలను. | ఔను / కాదు |
| 2) | భావాలకు అనుగుణంగా పద్యపాదాలను గుర్తించగలను. | ఔను / కాదు |
| 3) | శతక పద్యాల గొప్పతనం గురించి రాయగలను. | ఔను / కాదు |
| 4) | శతక పద్యం ఆధారంగా చిన్న కథను రాయగలను. | ఔను / కాదు |

**సూక్తి**

**"నీతి, సద్గుణాలు వజ్రాలకన్నా విలువైనవి.**
**అవి మనిషికి సంతృప్తినిస్తాయి.**
**మనీషిగా తీర్చిదిద్దుతాయి."**



SCERT, TELANGANA

# 6. వరహాల వాన

కింది బొమ్మను చూడండి, మాట్లాడండి.




**ప్రశ్నలు**

1. బొమ్మలో ఎవరెవరున్నారు?
2. పెద్దపులి దగ్గర ఏమున్నది?
3. పెద్దపులి దగ్గర ఉన్న బంగారు కడియాన్ని చూసి బాటసారి ఏమనుకుంటున్నాడు?
4. బంగారు కడియం కోసం వెళ్తే ఏం జరుగుతుంది? దీన్నిబట్టి మీరేంగ్రహించారు?

**పాఠం ఉద్దేశం**

దురాశ ఎప్పటికీ మంచిది కాదు. అది దుఃఖానికి మూలమని తెలియజెప్పడమే ఈ పాఠం ఉద్దేశం

SCERT TELANGANA



విద్యార్థుల వికాసానికి ప్రభుత్వ కానుక

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం 'సంభాషణ' ప్రక్రియకు చెందినది. ఏదైనా ఒక విషయం గురించి ఒకరి కంటే ఎక్కువ పాత్రలు మాట్లాడుకుంటే అది సంభాషణ అవుతుంది.

## విద్యార్థులకు సూచనలు

- పాఠంలోని కథను శ్రద్ధగా వినండి.
- పాఠాన్ని చదువండి. ఇప్పటివరకు మీరు విన్న కథలోని విషయాలు పాఠంలో ఉన్నాయో లేవో చెప్పండి.
- పాఠంలో అర్థంకాని పదాల కింద గీత గీయండి. ఆ పదాలకు అర్థాలను పదపట్టిక / నిఘంటువు చూసి లేదా టీచర్‌ను అడిగి తెలుసుకోండి.

SCERT, TELANGANA

### I

తాత : గోపి! వీళ్ళంతా ఎక్కడికెళ్తున్నారు?

గోపి : తాతా! మన ఊరికి ఒక సాధువు వచ్చాడట. అతను చాలా మహిమలు గలవాడట. అతన్ని చూడటానికి వెళ్తున్నారు.

తాత : అయితే మనమూ వెళ్దామా?

గోపి : వెళ్దాం... వెళ్దాం...

×××

జనం : దండాలు సామీ!

సాధువు : ఆ! దండాలు. మీకేంకావాలి?

జనం : మీరు చాలా మహిమలుగలవారని విన్నాం.

రాజన్న : మమ్ములను ధనవంతులను చెయ్యండి సామీ!

సాధువు : ఎందుకు?

రంగన్న : 'డబ్బుకు లోకం దాసోహం' అంటారు కదా!

సాయన్న : 'ధనముంటే కొండమీది కోతైనా దిగి వస్తుంది'.

జిలానీ : 'పైసామే పరమాత్మ హై' సాబ్.

లలిత : "ధనమూలం ఇదం జగత్" కదా! స్వామి.

తాత : సామీ! మాకు ధనం వద్దు. చాలా కాలం నుంచి వానల్లేవు. పంటల్లేక ఆకలితో మాడుతున్నాం. కనుక వానలు కురిపించండి.

జనం : తాతా నువ్వాగు. మాకు వానలొద్దు. ధనమే కావాలి.

సాధువు : మీకు వానలు కావాలో – ధనం కావాలో ఆలోచించుకోండి.

జనం : మాకు ధనమే కావాలి. ధనమే కావాలి.

తాత : సామీ! నీటికంటే విలువైంది లేదు. నీళ్ళుంటే ధనం సంపాదించుకోవచ్చు. వానలు కురిపించండి.

జనం : నువ్వు మాట్లాడకు. మాకు ధనమే కావాలి.

సాధువు : అంతేనంటారా?

జనం : అంతే... అంతే...

సాధువు : తథాస్తు. రేపు ఉదయం వరహాలవాన కురుస్తుంది. వెళ్ళండి.

×××

### ఆలోచించండి – చెప్పండి

1. అందరూ ధనం కావాలని కోరుకుంటే తాత మాత్రం వానలు కురిపించుమని ఎందుకు కోరుకున్నాడు?



SCERT TELANGANA

భర్త : వరహాలవాన పడ్తుందంటావా?

భార్య : అనుమానమే వద్దు. ఆ స్వామిజీ చాలా మహిమలున్నవాడు. తప్పకుండా పడుతుంది.

భర్త : అంతేనంటావా?

భార్య : అంతే... తొందరగా పడుకుందాం. ఉదయం తొందరగా లేవాలి కదా!

## II

పిల్లలు : వానమ్మ వాన – వరహాల వాన

భలే భలే వాన – వరహాల వాన

భార్య : వామ్మో! ఎన్ని వరహాలో! ఎన్ని వరహాలో!

భర్త : పిల్లలూ! ఇట్లా రండి. బిందెల్లోని చెంబుల్లోని నీళ్ళు పారబోసి వరహాలతో నింపండి.

భార్య : ఇంక మనకు కరువే లేదు. కావల్సినవన్నీ కొనుక్కోవచ్చు.

భర్త : మాటలాపి గుమ్ములు, గరిసెలు, సంచుల్లోని ధాన్యం బయటపారబోసి అన్నిట్లో వరహాలు నింపండి. తరతరాలు తిన్నా తరగొద్దు.

భార్య : అబ్బ! నా కెంత సంతోషంగా ఉందో. ఎక్కడ చూసినా వరహాలే! వరహాలు!

భర్త : మన జాతకమే మారిపోతుంది. హాయిగా కాలుమీద కాలేసుకుని బతుకొచ్చు.

×××



SCERT, TELANGANA

రాజన్న : అబ్బబ్బ! ఈ వాన ఆగేటట్లు లేదు.

రంగన్న : గంట గంటకు ఎండ పెరుగుతోంది.

సాయన్న : ఈ వరహాలవానతో బావులు, చెరువులు, వీధులు అన్ని నిండిపోతున్నాయి. తాగుదామంటే చుక్కనీరు లేదు. ఎట్లా బతుకుతాం.

జిలానీ : అబ్ క్యా కరేంగే.... కైసే జియేంగే హమ్.

లలిత : గొంతు తడారిపోతుంది. నాలుక పిడుచకట్టుకుపోయింది.

జనం : తాత! ఈ వరహాల వాన ఇట్లాగే కురిస్తే అందరం చస్తాం.

తాత : అప్పుడు నేను వాన కురిపించమంటే మీరే వద్దంటిరి. తినటానికి తిండి, తాగటానికి నీళ్ళులేకపోయె. ఇప్పుడెట్లా! ఏం చేద్దాం.

జనం : అజ్ఞానులం. మీరే ఏదో ఒకటి చెయ్యాలి.

తాత : అందరం కలిసి స్వామీజీ దగ్గరకే వెళదాం. ఆయన తప్పకుండా మనకు సాయం చేస్తాడు.

×××

జనం : ఆరోజు బుద్ధి గడ్డితిని అత్యాశకు బోయి ధనం కావాలన్నాం. ఇంక ఈ వరహాల వానను ఆపండి స్వామి.

సాధువు : ఆ రోజు మీరే కావాలన్నారు.

జనం : ఆ రోజు వరహాలవాన వల్ల కలిగే అనర్థాన్ని తెలుసుకోలేకపోయాం. మమ్ములను మన్నించి, వానలు కురిపించండి. కష్టపడి పని చేస్తాం. పంటలు పండించుకుంటాం. సుఖంగా బతుకుతాం.

సాధువు : "దురాశ దుఃఖానికి మూలం". పనికిరాని కోరికలు కోరుకోవద్దు. వర్షాలు కురుస్తాయి. వెళ్ళండి.

జనం : దండాలు సామీ దండాలు! వస్తాం.

**ఆలోచించండి - చెప్పండి**

1. కాలుమీద కాలేసుకుని బతకడమంటే ఏమిటి?


విద్యార్థుల వికాసానికి ప్రభుత్వ కానుక
SCERT, TELANGANA

# ఇవి చేయండి

## I వినడం - ఆలోచించి మాట్లాడడం

అ) 'కష్టపడి పనిచేయడంలో ఆనందం ఉంది' దీనిని సమర్థించండి.

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

**అ) పాఠం చదువండి. పాఠంలో వచ్చిన సామెతలను రాయండి.**

1)

2)

3)

4)

**ఆ) కింది పేరా చదువండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.**

ఒకసారి సాధువు జనంతో ఇలా అన్నాడు. మీ ఊరి చివర తవ్వండి. మీ తాతలు దాచిన బంగారం దొరుకుతుందన్నాడు. జనమంతా ఊరు చివర నేలనంతా తవ్వడం మొదలుపెట్టారు. కాని ఏమీ దొరకలేదు. సాధువు జనం తవ్విన చోట చూశాడు. ఇంకా తవ్వాలి అన్నాడు. జనం ఇంకా తవ్వారు. ఇంకా ఇంకా తవ్వారు. అప్పుడది చెరువులా తయారయింది. ఇక ఆపండి. బంగారం దొరికింది అన్నాడు సాధువు. జనం సాధువును వింతగా చూశారు. మీరు చెరువును తయారుచేశారు. చెరువు నీటితో బంగారంలాంటి పంట పండుతుంది అన్నాడు సాధువు.

1) సాధువు జనాన్ని ఏం చేయమన్నాడు?

2) జనం నేలను తవ్వడం వల్ల ఏం ఏర్పడింది?

3) సాధువును జనం వింతగా ఎందుకు చూశారు?

4) చెరువును తవ్వించడానికి సాధువు జనానికి ఏమని చెప్పాడు?



SCERT, TELANGANA

## III స్వీయరచన

**అ) కింది ప్రశ్నలకు మూడేసి వాక్యాలలో జవాబులు రాయండి.**

1) 'ధనముంటే కొండమీద కోతైనా దిగి వస్తుంది' దీనిని బట్టి మీకేమర్థమయ్యిందో రాయండి.

2) అందరూ ధనం కావాలని కోరినా తాత మాత్రం వర్షం కావాలని ఎందుకు కోరాడు?

**ఆ) కింది ప్రశ్నకు ఆరు వాక్యాల్లో జవాబు రాయండి.**

1) 'దురాశ దుఃఖానికి మూలం' ఎట్లాగో వివరించండి.

SCERT TELANGANA

## IV సృజనాత్మకత

అ) వరహాల వాన పాఠాన్ని కథ రూపంలో చెప్పండి.

## V పదజాలం

అ) కింది వాక్యాలలో గీత గీసిన పదాలకు అర్థాన్ని రాయండి.

1) ఎంతవారైనా ధనానికి దాసోహం కాక తప్పదు. (  )

ఎ) భయపడు  బి) లొంగిపోవు  సి) సిద్ధపడు  డి) పారిపోవు

2) అజ్ఞాని ఎవరి మాట వినడు. (  )

ఎ) తెలివైనవాడు  బి) ధనమున్నవాడు  సి) బలమున్నవాడు  డి) తెలివిలేనివాడు

3) ఇతరులకు సాయం చేయలేని జీవితం వ్యర్థం. (  )

ఎ) సహాయం  బి) సంతోషం  సి) అపాయం  డి) న్యాయం

4) దురాశగలవారు ఎప్పటికీ నిజమైన ఆనందాన్ని పొందలేరు. (  )

ఎ) కోపం  బి) ఆవేశం  సి) అత్యాశ  డి) నిరాశ

ఆ) కింది పదాలను సొంతవాక్యాలలో ఉపయోగించి రాయండి.

ఉదా: జాతకం : లాటరీ టిక్కెట్లతో ఎవరి జాతకం మారదు.

1) మూలం : ____________________

2) బుద్ధి : ____________________

3) సంతోషం : ____________________

4) బతుకు : ____________________

SCERT, TELANGANA

ఇ) కింది పదాలను వరుసక్రమంలో రాయండి.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ఉదా: మేఘాలు | | పంటలు | | వర్షం | | చెరువు |
| మేఘాలు | → | వర్షం | → | చెరువు | → | పంటలు |
| 1) వర్షాలు | | పంటలు | | చెరువు | | సంతోషం |
| ______ | → | ______ | → | ______ | → | ______ |
| 2) ఆనకట్ట | | నది | | కాలువలు | | వ్యవసాయం |
| ______ | → | ______ | → | ______ | → | ______ |
| 3) పంట | | మొక్కలు | | వాన | | విత్తనాలు |
| ______ | → | ______ | → | ______ | → | ______ |
| 4) ఆకాశం | | భూమి | | వాన | | నది |
| ______ | → | ______ | → | ______ | → | ______ |

## VI భాషను గురించి తెలుసుకుందాం!

అ) కింది పదాలు గమనించండి. నామవాచక పదాలకు సరిపోయే సర్వనామ పదాలను గుర్తించండి. వాటిని జతపరచండి.

| | |
|---|---|
| గోపాల్ | అవి |
| సుల్తానా | అది |
| కాకి | వారు |
| నక్క, కుక్క, తాబేలు | ఆమె |
| రవి, రహీం, సునీల్ | అతడు |

SCERT , TELANGANA

ఆ) కింది పట్టికలోని పదాలు చదువండి. ఖాళీలలో సరిపోయే చోట రాయండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| అది | ఆయన | వారు | అతడు | ఆమె | అవి |

1) సుమిత్ర వంట బాగా చేస్తుంది. ______________ పాట కూడా బాగా పాడుతుంది.

2) పోతన భాగవతం రాశాడు. ______________ సహజ పండితుడు.

3) సింహం గర్జిస్తుంది. ______________ అడవిలో ఉంటుంది.

★ కింది వాక్యాలను చదువండి.

1) రాము తొందరపాటు మనిషి.

2) రాజు మనసు బంగారం.

3) అతడు ఉన్నదానితో తృప్తి చెందుతాడు.

4) కాకరకాయ చేదుగా ఉంటుంది.

5) మల్లెపూలు మంచి వాసన ఇస్తాయి.

పై వాక్యాలలోని గీత గీసిన పదాలు గమనించండి.

'తొందరపాటు, బంగారం, తృప్తి, చేదు, మంచి' అనేవి గుణాన్ని తెలిపే పదాలు. ఇట్లా గుణాలను తెలిపే పదాలను 'విశేషణాలు' అంటారు.

ఇ) కింది వాక్యాలను చదువండి. విశేషణ పదాల కింద గీత గీయండి.

1) ఏనుగు పెద్ద జంతువు.

2) నిఖిల్ పొడవుగా ఉన్నాడు.

3) చిలుక అందమైన పక్షి.

4) కాటుక నల్లగా ఉంటుంది.

5) అత్తరు వాసన మంచిగా ఉంటుంది.

## నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1) | కష్టపడి పనిచేయడంలో ఆనందం ఉన్నదని సమర్థిస్తూ మాట్లాడగలను. | ఔను / కాదు |
| 2) | అపరిచిత పేరా చదివి ప్రశ్నలకు జవాబులు రాయగలను. | ఔను / కాదు |
| 3) | 'దురాశ దుఃఖానికి మూలమ'ని వివరిస్తూ రాయగలను. | ఔను / కాదు |
| 4) | వరహాలవాన పాఠాన్ని 'కథ' రూపంలో రాయగలను. | ఔను / కాదు |

**సూక్తి**

నీటిని రక్షించు.

ప్రకృతిని ప్రేమించు.


భవితకు భరోసాను కల్పించు.

SCERT, TELANGANA

# 7. సింహం - గాడిద

- ఉత్పల సత్యనారాయణాచార్య

**కింది బొమ్మను చూడండి, మాట్లాడండి.**



**ప్రశ్నలు**

1. పై బొమ్మలో ఏమేమి ఉన్నాయి?
2. మొదటి బొమ్మను చూస్తే, మీకేమనిపిస్తుంది?
3. రెండవ బొమ్మను చూస్తే, మీకేమనిపిస్తుంది?
4. రెండు బొమ్మల ఆధారంగా మీరు ఏమి గ్రహించారు?

**పాఠం ఉద్దేశం**

దుష్టుడైన బలవంతునితో స్నేహం ప్రమాదకరమని, పనికిరాదని చెప్పటమే ఈ పాఠం ఉద్దేశం.

SCERT TELANGANA



విద్యార్థుల వికాసానికి ప్రభుత్వ కానుక

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం 'గేయకథ' ప్రక్రియకు చెందినది. ఏదైనా కథను లయాత్మకమైన గేయరూపంలో చెప్తే అది గేయకథ అవుతుంది. ఈ గేయకథ ఉత్పల సత్యనారాయణాచార్య రాసిన 'బడాయి మేక' అనే సంకలనం లోనిది.

## కవి పరిచయం



ఉత్పల సత్యనారాయణాచార్య 1928లో ఖమ్మం జిల్లా 'చింతకాని'లో జన్మించాడు. జాతీయోద్యమంలో పాల్గొన్నాడు. మాతృభూమి, జైహింద్, తెలుగుదేశం పత్రికల్లో పనిచేశాడు. జ్యోత్స్న, ఈ జంట నగరాలు హేమంత శిశిరాలు, స్వప్నాల దుప్పటి, ఉత్పలమాల మొదలైన రచనలు చేశాడు. రవీంద్రుని రచనలను అనువదించాడు.

SCERT TELANGANA

## విద్యార్థులకు సూచనలు

- గేయం పాడేటప్పుడు శ్రద్ధగా వినండి. మీరూ పాడండి.
- గేయాన్ని చదువండి. ఇప్పటివరకు మీరు తెలుసుకొన్న విషయాలు గేయంలో ఉన్నాయో లేవో చెప్పండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి. ఆ పదాలకు అర్థాలను పదపట్టిక / నిఘంటువు చూసి లేదా ఉపాధ్యాయుడు అడిగి తెలుసుకొండి.

## I

సింహముతో నొక గాడిద
స్నేహంబును గోరి వచ్చె
అందులకా సింహమెంతో
ఆదరమున ఒప్పుకొనెను

ఆహారము సేకరింప
అపుడా జంతువులు రెండు
ఒకరికొకరు సాయపడగ
ఒప్పందము చేసికొనెను

కావలసిన జంతువులను
గాడిద కొనిరావలయును
సింహమప్పుడవ్వానిని
సంహరించి పంచవలయు


**ఆలోచించండి - చెప్పండి**

1. గాడిదతో స్నేహాన్ని సింహం ఎందుకు ఒప్పుకుంది?

## II

ఈ తీరుగ ఆ రెండును
ఇష్టమైన జంతువులను
పట్టి చంపి మాంసమంత
పదిలపరచె ఒక్కచోట

అంత కొంతసేపటిలో
ఆ సింహము మాంసమంత
మూడు భాగములుగ చేసి
గాడిదతో ఇట్టు లనెను



SCERT, TELANGANA

“మృగరాజును నేనగుటను
మేర తప్పకుండ నాకు
కానుకగా మొదటి పాలు
గౌరవించి ఒసగవలయు

**ఆలోచించండి - చెప్పండి**

1. మొదటి భాగం సింహానికే ఎందుకివ్వాలన్నది?

### III

నేను కూడ నీ తోడుగ
నిలిచియుండి వేటాడితి
కావున ఈ రెండవదియు
రావలయును నాకు సరిగ

మంచి చెడుగు లాకళించి
మారు మాట లాడకుండ
ఈ మూడవ పాలు కూడ
ఇచ్చి వేయ వలయు నాకు

నిజము చెప్పు చుంటి నిపుడు
నీ వింతట ఒప్పుకొనుము
లేకుండిన బ్రతుక వీవు
లేచి పొమ్ము ఎటకైనను”

అని సింహము బొబ్బరించి
ఆ గాడిద నంపివేసె
దుష్టుడైన బలవంతుని
తోడి చెలిమి కూడదు కద!

**ఆలోచించండి - చెప్పండి**

1. సింహం అన్ని భాగాలు తనవే అని చెప్పటం బట్టి మీకేమర్థమైంది?



SCERT, TELANGANA

## గేయ సారాంశం

అనగనగా ఒక గాడిద ఉన్నది. అది సింహంతో స్నేహం చేయాలని వచ్చింది. సింహం సరే అన్నది. సంతోషంగా గాడిదతో స్నేహం చేసింది. ఒకదానికొకటి సాయం చేసుకుంటూ ఆహారాన్ని సేకరించుకుందామని ఒప్పందం చేసుకున్నాయి.

జంతువులను గాడిద తీసుకువస్తే, సింహం వాటిని చంపుతుంది. ఆ జంతువుల మాంసమంతా ఒక దగ్గర భద్రపరిచాయి. సింహం మొత్తం మాంసాన్నంతా మూడు భాగాలు చేసి గాడిదతో ఇలా అన్నది.

“నేను అడవికి రాజును కావటం చేత మొదటి భాగాన్ని నాకు ఇవ్వాలి. నీ వెంట ఉండి వేటాడినందుకు రెండో భాగం కూడా నాకే ఇవ్వాలి. మంచి చెడులు ఆలోచించి ఎదురు మాట్లాడకుండా మూడో భాగం కూడా నాకే ఇవ్వాలి. నీవు ఇందుకు ఒప్పుకోకపోతే బతుకవు. ఎక్కడికైనా వెళ్ళిపో” అని సింహం గాడిదను బెదిరించి పంపివేసింది.

దుష్టుడైన బలవంతునితో స్నేహం ప్రమాదకరం అని తెలిసింది కదా! కావున దుష్టులతో స్నేహం చేయకూడదు.

SCERT, TELANGANA

## ఇవి చేయండి

### I వినడం - ఆలోచించి మాట్లాడడం

అ) ఈ గేయకథను అభినయంతో పాడండి.

ఆ) ఈ కథను సొంతమాటల్లో చెప్పండి.

### II ధారాళంగా చదవడం - అర్థం చేసుకోవడం

**అ) పాఠం చదవండి. కింది వాక్యాల భావానికి సరిపోయే గేయ పాదాలను పాఠంలో గుర్తించండి. రాయండి.**

1) మొదటి భాగం నాకు ఇవ్వాలి.

_______________________________________________

2) మాంసమంత ఒకచోట భద్రపరిచాయి.

_______________________________________________

3) సింహం గర్జించి గాడిదను వెళ్ళగొట్టింది.

______________________________________

4) మంచి చెడులను అర్థం చేసుకొని తిరిగి మాట్లాడకు.

______________________________________

**ఆ) కింది పేరా చదువండి. పేరా ఆధారంగా ఇచ్చిన వాక్యాలు తప్పు (✗), ఒప్పు (✓) లతో గుర్తించండి.**

కాకి, తాబేలు మంచి స్నేహితులు. ఒక రోజు పులి చేతికి తాబేలు దొరికింది. అది చూసిన కాకి దుఃఖించింది. మిత్రుణ్ణి ఎలా కాపాడాలని బాగా ఆలోచించింది. పులి ఎంత ప్రయత్నించిన తాబేలు పెంకును కొరకలేకపోయింది. కాకి వెంటనే పులితో "ఓ పులి తాబేలును నీటిలో నానబెట్టు, అప్పుడు అది మెత్తబడుతుంది. హాయిగా తినవచ్చు" అంది. పులి వెంటనే చెరువులో నానబెట్టింది. తాబేలు తప్పించుకుంది. పులి తన తెలివి తక్కువతనానికి సిగ్గుపడింది. కాకి తన స్నేహితుణ్ణి రక్షించినందుకు సంతోషించింది.

1) తాబేలును నీటిలో నానబెడితే మెత్తబడుతుంది. (   )

2) తాబేలును కాపాడినందుకు కాకి సంతోషించింది. (   )

3) తాబేలు పులికి దొరికినందుకు కాకి దుఃఖించింది. (   )

4) కాకి, తాబేలు, పులి మంచి స్నేహితులు. (   )

5) కాకి తెలివైనది. పులి తెలివి తక్కువది. (   )

6) కాకి ఉపాయం చేత తాబేలును రక్షించింది. (   )

## III స్వీయరచన

**అ) కింది ప్రశ్నలకు మూడేసి వాక్యాలలో జవాబులు రాయండి.**

1) 'సింహం – గాడిద' కథ ద్వారా మీరు ఏమి గ్రహించారు?

______________________________________

______________________________________

______________________________________

SCERT, TELANGANA

2) మీరు మీ స్నేహితులతో ఎలా ఉంటారో రాయండి.

**ఆ) కింది ప్రశ్నకు ఆరు వాక్యాల్లో జవాబు రాయండి.**

1) సింహం స్వభావం ఎటువంటిది? ఇలాంటి దానితో ఎందుకు స్నేహం చేయకూడదు?

SCERT, TELANGANA

## IV సృజనాత్మకత

**అ) 'సింహం - గాడిద' గేయకథను సంభాషణ రూపంలో రాయండి.**

## V పదజాలం

**అ) కింది వాక్యాలల్లో గీత గీసిన పదాలకు అర్థాలు రాయండి. వాటితో సొంతవాక్యాలు రాయండి.**

ఉదా: మంచి వారితో <u>చెలిమి</u> చేయాలి.

చెలిమి = స్నేహం

కష్టసుఖాలలో స్నేహం తోడుంటుంది.



విద్యార్థుల వికాసానికి ప్రభుత్వ కానుక

1) దుష్టునితో స్నేహం చేయరాదు.

______________________________

______________________________

2) సింహం గాడిదను సంహరిస్తానని బెదిరించింది.

______________________________

______________________________

3) వాస్తవం చెప్పిన వారిని అందరూ నమ్ముతారు.

______________________________

______________________________

4) మంచి చెడులను ఆకళింపు చేసుకోవాలి.

______________________________

______________________________

**ఆ) కింది వాక్యాల్లో ప్రకృతి, వికృతి పదాలున్నాయి. వాటిని గుర్తించి, పట్టికలో రాయండి.**

1) సింహం అడవికి రాజు. సింగం మాంసం తింటుంది.

2) మెకం అడవిలో ఉంటుంది. మృగం ఆహారం కోసం వేటాడుతుంది.

3) గౌరవం ఇవ్వనిదే గారవం లభించదు.

4) నిజం చెప్పటం గొప్ప విషయం. నిక్కమైన మాట మనిషి విలువ పెంచుతుంది.

| ప్రకృతి | వికృతి |
|---|---|
| | |
| | |
| | |
| | |

SCERT TELANGANA

## VI భాషను గురించి తెలుసుకుందాం!

**అ) కింది వాక్యాలు చదువండి.**

1) లలిత బడికి <u>వెళ్ళింది</u>.

2) హరీష్ క్రికెట్ <u>ఆడుతున్నాడు</u>.

3) తాతయ్య ఊరి నుండి <u>వచ్చాడు</u>.

4) అమ్మ వంట <u>చేస్తుంది</u>.

5) దేశం ప్రశాంతంగా ఉండాలని <u>కోరుకుంటాం</u>.

పై వాక్యాలు చదివారు కదా! పై వాక్యాలలో గీతగీసిన పదాలను ఇంకోసారి జాగ్రత్తగా చదువండి. **'వెళ్ళింది, ఆడుతున్నాడు, వచ్చాడు, చేస్తుంది, కోరుకుంటాం'** ఇవే కదా ఆ పదాలు. ఈ పదాలు దేనిని చెప్తున్నాయి? వేరు వేరు వ్యక్తులు చేసే పనులను చెప్తున్నాయి. ఇట్లా పనిని తెలియజేసే పదాలను క్రియాపదాలు అంటారు.

**ఆ) మీకు తెలిసిన కొన్ని క్రియాపదాలు రాసి వాటితో వాక్యాలు రాయండి.**

ఉదా : వచ్చాడు ________ ________ ________

________ ________ ________ ________

వాక్యాలు :

ఉదా : నాన్న ఇంటికి వచ్చాడు.

1) ________________

2) ________________

3) ________________

4) ________________

SCERT, TELANGANA

**ఇ) ఏకవచనం, బహువచనం ఆధారంగా ఖాళీలను సరైన క్రియాపదాలతో పూరించండి.**

1) సింహం అడవిలో ____________________.

సింహాలు అడవిలో ____________________.

2) బాలిక తోటలో పూలను ____________________.

బాలికలు తోటలో పూలను ____________________

3) నెమలి నాట్యం ____________________.

నెమళ్ళు నాట్యం ____________________.

4) చిలుక జామపండును ____________________.

చిలుకలు జామపండ్లను ____________________.

## నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1) | గేయకథను రాగంతో పాడగలను. కథను చెప్పగలను. | ఔను / కాదు |
| 2) | అపరిచిత పేరా ఆధారంగా తప్పు, ఒప్పులను గుర్తించగలను. | ఔను / కాదు |
| 3) | సింహం స్వభావం గురించి సొంత మాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4) | పాఠాన్ని నాటకీకరణ చేయగలను. | ఔను / కాదు |




చెడ్డవారితో స్నేహం ప్రమాదకరం.

మంచివారితో స్నేహం మధురఫలం.

SCERT, TELANGANA

# 8. బాల్యమిత్రులు

– డా॥ ఇరివెంటి కృష్ణమూర్తి

కింది బొమ్మను చూడండి, మాట్లాడండి.



**ప్రశ్నలు**

1. బొమ్మలో ఎవరెవరు కన్పిస్తున్నారు? వాళ్ళు ఏం చేస్తున్నారు?
2. పిల్లలందరు ఎక్కడికి వెళ్తున్నారు? ఊహించి చెప్పండి.
3. అందరిలో ప్రత్యేకంగా కనపడుతున్నదెవరు?

**పాఠం ఉద్దేశం**

స్నేహం యొక్క గొప్పదనాన్ని, మంచి స్నేహంవల్ల కలిగే ప్రయోజనాన్ని తెలియజెప్పడమే ఈ పాఠం ఉద్దేశం.

SCERT, TELANGANA

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠం 'కథ' ప్రక్రియకు చెందినది. ఆకట్టుకొనే కథనం, సరళత, పాత్రలకు తగిన సంభాషణలతో కూడుకొని ఉన్నదే కథ. దానివల్ల మనస్సుకు ఆహ్లాదం కలుగుతుంది. ఈ పాఠం 'ఇరివెంటి రచనలు' అనే సంకలనం లోనిది.

## కవి పరిచయం



–డా॥ ఇరివెంటి కృష్ణమూర్తి మహబూబ్‌నగర్‌లో జన్మించాడు. నిజాం విమోచనోద్యమంలో పాల్గొని జైలు శిక్షను అనుభవించాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆచార్యుడుగా పనిచేశాడు. కవి సమయములు, తెలుగు – ఉత్తర భారత సాహిత్యాలు, చాటువులు, వాగ్భూషణం భూషణమ్ మొదలగు రచనలు చేశాడు. కవితలు, కథానికలు రాశాడు. యువభారతిసంస్థకు అధ్యక్షుడిగా సేవలందించాడు.

SCERT TELANGANA

## విద్యార్థులకు సూచనలు

- పాఠంలోని కథను శ్రద్ధగా వినండి.
- పాఠాన్ని చదువండి. ఇప్పటివరకు మీరు విన్న కథలోని విషయాలు పాఠంలో ఉన్నాయో లేవో చెప్పండి.
- పాఠం చదువండి. అర్థంకాని పదాల కింద గీత గీయండి. ఆ పదాలకు అర్థాలను పదపట్టిక / నిఘంటువు చూసి లేదా ఉపాధ్యాయుడిని అడిగి తెలుసుకొండి.

## I


శ్రీకృష్ణుడు ద్వారకకు రాజు. ద్వారకలో శ్రీకృష్ణుడు ఉండే భవనం ఎంతో అందంగా ఉండేది. ఎత్తైన కోటగోడలతో సముద్రం ఒడ్డున అందంగా బంగారు శిఖరాలతో మెరుస్తున్న మేరుపర్వతంలా ఉండేది. ఆ నగరంలో అంతా చదువుకున్నవాళ్లే! పేదవాళ్ళు ఎవరూ లేరు. శ్రీకృష్ణుని ఇంట్లో ఎప్పుడూ చదువుకున్నవాళ్ళకూ బుద్ధిమంతులకూ మర్యాదలు జరుగుతుండేవి.

ద్వారకా నగరానికి చాలా దూరంగా ఒక చిన్నపల్లెలో సుదాముడు అనే పండితుడు ఉండేవాడు. గొప్పగా చదువుకున్నవాడు. చాలా అభిమానం కలవాడు. సత్యాన్నీ, ధర్మాన్నీ, దైవాన్నీ నమ్ముకున్నాడు. సుదామునికి సంతానం ఎక్కువ. వాళ్ళను పోషించడం అతనికి దినదినగండమైంది. ఆకలికి మలమలలాడుతున్న పిల్లలనూ ఇల్లాలినీ పోషించుకోలేక ఎన్నో ఇబ్బందుల పాలైనాడు.

**ఆలోచించండి - చెప్పండి**

1. సుదాముడు ఎవరు?
2. ద్వారకలోని కృష్ణభవనం ఎట్లా ఉన్నది?

## II




ఒకనాడు సుదాముని ఇల్లాలికి మెరుపులా ఒక ఉపాయం తట్టింది. అతనితో "స్వామీ! శ్రీకృష్ణుడూ మీరూ కలసి చిన్నప్పుడు సాందీపనివద్ద చదువుకున్నారు కదా! ఇప్పుడు కృష్ణుడు రాజు. ఆయన తలచుకుంటే ఏదైనా సహాయం చేస్తాడు. ఒకసారి వెళ్ళి దర్శనం చేసుకుంటే తప్పా!" అన్నది. అప్పుడు సుదాముడు - "నిజమే, కాని, నేను ఈ స్థితిలో పోయి అతణ్ణి కలుసుకోవడం నాకెందుకో బాగనిపించడంలేదు. అతణ్ణి చూసి చాలాకాలమైంది. మా అంతస్తుల్లోనూ చాలా తేడాలు వచ్చేసినవి. అతడు గుర్తిస్తాడో లేదో! ఒకవేళ గుర్తించినా ఏమని అడగాలి? స్నేహితుణ్ణి అడిగి మొహమాట పెట్టటం మంచిదేనా? ఐనా సరే. నీవు చెపుతున్నావు కనుక నేను వెళతాను. ఆయన మహారాజు. నేను నిరుపేదను. కానుక ఏమీ లేకుండ ఎప్పుడూ రాజు దగ్గరికి గానీ పిల్లల దగ్గరికి గానీ గురువు దగ్గరికి గానీ పోకూడదు కదా!" అన్నాడు. అప్పుడా ఇల్లాలు ఎక్కడి నుంచో కొన్ని అటుకులు ఒక చినిగిన బట్టలో కట్టి అందించింది.

SCERT, TELANGANA

సుదాముడు ద్వారకకు చేరుకున్నాడు. చిరిగిన బట్టల్లో ఉన్న అతణ్ణి చూసి ద్వారపాలకులు అడ్డగించినారు. ఒకసారి సుదాముడు వచ్చినాడని చెప్పి చూడండి అని మొరపెట్టుకున్నాడు. ఈ సంగతి ఈ నోట ఆ నోట పడి శ్రీకృష్ణుని దాకా పోయింది. భార్యలు రుక్మిణీ సత్యభామలతో ఊయల మంచంపై ముచ్చటలాడుతున్న శ్రీకృష్ణుడు సుదాముని పేరు వినగానే తటాలున మంచందిగి, జారుతున్న ఉత్తరీయాన్ని కూడా సరిచేసుకోకుండా అంతఃపురంలోని వారంతా ఆశ్చర్యంతో చూస్తుంటే తొందరగా పరుగెత్తుకుంటూ సుదాముడు నిలుచున్న సింహద్వారం వద్దకు చేరుకున్నాడు. సుదాముణ్ణి కౌగిట్లోకి చేర్చుకున్నాడు. పట్టరాని సంతోషంతో మిత్రులిద్దరి కళ్ళల్లోనూ నీళ్ళు రాలినవి. కుశలప్రశ్నలు వేసుకోవడానికి కూడా నోటమాట రాలేదెవరికి.

**ఆలోచించండి - చెప్పండి**

1. సుదాముడు శ్రీకృష్ణుని వద్దకు వెళ్ళడానికి ఎందుకు తటపటాయించాడు?
2. సుదాముని రాక గురించి తెలియగానే శ్రీకృష్ణుడు ఏమి చేశాడు?



## III

అంతఃపురంలోకి తీసుకువచ్చినాడు సుదాముణ్ణి శ్రీకృష్ణుడు. భార్యలు బంగారుచెంబులతో నీరుపోస్తుంటే తాను సుదాముని కాళ్ళు కడిగినాడు. అతిథిగా వచ్చినవాణ్ణి దేవునిలాగా గౌరవించాలన్నది మన భారతీయుల ఆచారం. రుచికరమైన భోజనాలు ఇద్దరూ కలసి చేసినారు. తన భార్యలు వింజామరలు వీచుతూ ఉంటే శ్రీకృష్ణుడు తమ చిన్ననాటి కథలన్నీ ఒక్కొక్కటిగా జ్ఞాపకానికి తెస్తున్నాడు. వాళ్ళిద్దరూ నవ్వుకుంటున్నారు. ఏడుస్తున్నారు. గురువైన సాందీపని జ్ఞాపకాలు రాగానే లేచి నిలబడి.

"గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః

గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీగురవే నమః"

అంటూ తాము చదువుకున్న ఆశ్రమం దిక్కుకు నమస్కారం చేసినారు. సుదాముడు ఒక కథ చెపుతున్నప్పుడు ఉత్సాహంతో లేచి నిలబడ్డాడు. ఎంతో ప్రయత్నంగా దాచుకున్న ఆ అటుకుల మూట కిందపడింది. కృష్ణుడు ప్రేమతో అందుకుని – "నాకు కానుక తెచ్చినావన్న మాట!" అంటూ పిడికెడు అటుకులు నోట్లో వేసుకున్నాడు. చిన్నపిల్లవాడిలా లొటికలువేసి ఆనందించినాడు. సుదాముణ్ణి సత్కరించి పంపించినాడు.

సుదాముడు ఇంటికి చేరుకున్నాడు. కాని, తన పూరిల్లు తనకు కనిపించలేదు. చక్కని ఇల్లూ, సుఖ సంతోషాలతో కళకళలాడుతున్న తన ఇల్లాలూ, పిల్లలూ కనిపించినారు. ఏమి ఏర్పాటు చేసినాడో మరి శ్రీకృష్ణుడు! తానేదో అడుగబోయినాడు. అడుగలేకపోయినాడు. కాని, తాను కోరింది శ్రీకృష్ణుడు ఇవ్వనే ఇచ్చినాడు. స్నేహం అంటే అదే కదా!

**ఆలోచించండి – చెప్పండి**

1. "గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః..." అనే శ్లోకాన్ని చదువండి. దాని భావం చెప్పండి.

# ఇవి చేయండి

## I వినడం – ఆలోచించి మాట్లాడడం

అ) మీ ఇంటికి ఎవరైనా వచ్చినప్పుడు వారికి ఎట్లా మర్యాద చేస్తారు? వారితో మీరు ఏం మాట్లాడుతారో, ఎలా మాట్లాడుతారో చెప్పండి.

SCERT TELANGANA

## II ధారాళంగా చదువడం - అర్థం చేసుకోవడం

అ) పాఠంలోని రెండో బొమ్మను చూడండి. దానికి సంబంధించిన వాక్యాలు పాఠంలో ఎక్కడ ఉన్నాయో చూడండి. వాటి కింద గీత గీయండి.

ఆ) కింది పేరాను చదువండి.

తమ పనులను కూడా విడిచి ఇతరుల పనులను చేసేవారు ఉత్తములు. తమ పనులకు భంగం కలుగకుండా ఇతరుల పనులను చేసిపెట్టేవారు మధ్యములు. తమ పనికోసమై ఇతరుల పనులను చెడగొట్టేవారు మనుషుల రూపంలో ఉన్న రాక్షసులు. ఇక తమకు ఏ లాభం లేకున్నా ఇతరుల పనులను చెడగొట్టేవారికి ఏ పేరుపెట్టాలో తెలియడం లేదు.

**పై పేరా ఆధారంగా కింది వాక్యాలు తప్పొ(✗), ఒప్పొ(✓) గుర్తించండి.**

1) తమ పనులకు భంగం కలుగకుండా ఇతరుల పనులు చేసేవారు రాక్షసులు. (   )

2) తమ పనుల కోసం ఇతరుల పనులను చెడగొట్టేవారు రాక్షసులు. (   )

3) తమ పనులను పక్కనపెట్టి ఇతరుల పనులు చేసేవారు ఉత్తములు. (   )

4) తమకు ఏ లాభం లేకున్నా ఇతరుల పనిని చెడగొట్టేవాడు మధ్యములు. (   )

## III స్వీయరచన

అ) కింది ప్రశ్నలకు మూడేసి వాక్యాలల్లో జవాబులు రాయండి.

1) ఈ పాఠం ద్వారా స్నేహితులు ఎట్లా ఉండాలని తెలుసుకున్నారు? మీరైతే మీ స్నేహితునితో ఎట్లా ఉంటారో రాయండి.

2) కృష్ణుడు ఇచ్చిన విందువల్ల సుదాముడి మనస్సు ఆనందంతో నిండింది కదా! ఇట్లా ఏయే సందర్భాలలో మనస్సుకు ఆనందం కలుగుతుంది?



SCERT, TELANGANA

ఆ) కింది ప్రశ్నకు ఆరు వాక్యాల్లో జవాబు రాయండి.

1) బాల్యమిత్రులు కథను సొంతమాటల్లో రాయండి.

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

## IV సృజనాత్మకత

అ) పండుగ సందర్భంగా నీ మిత్రునికి / మిత్రురాలికి శుభాకాంక్షలు తెలుపుతూ గ్రీటింగ్ కార్డు తయారుచేయండి.

## V పదజాలం

అ) మీకు తెలిసిన తినుబండారాల పేర్లు రాయండి.

ఉదా: అటుకులు ________ ________

లడ్డూలు ________ ________

________ ________ ________

________ ________ ________

________ ________ ________

ఆ) కింది పదాలనుపయోగించి సొంతవాక్యాలు రాయండి.

1) స్నేహితుడు : ______________________________

2) మర్యాద : ______________________________

SCERT, TELANGANA



విద్యార్థుల వికాసానికి ప్రభుత్వ కానుక

ఇ) కింది వాక్యాలను చదువండి.

కళకళ, మిలమిల, చకచక ... ఇట్లాంటి పదాలను **'ధ్వన్యనుకరణ పదాలు'** అంటారు. మీకు తెలిసిన ఇట్లాంటి ధ్వన్యనుకరణ పదాలను చెప్పండి.

★ కింది వాక్యాల్లో సరైన పదాలు రాయండి.

1) రాముడు _______________ బడికి నడుస్తూ వెళ్ళాడు. (గబగబ, మిలమిల)

2) బంగారునగలు _______________ మెరుస్తూ ఉన్నాయి. (కరకర, తళతళ)

3) బడి గంట _______________ మోగింది. (జలజల, గణగణ)

4) ఆకాశంలో చుక్కలు _______________ మెరుస్తున్నాయి. (మిలమిల, పటపట)

5) తోటలో పక్షులు _______________ శబ్దం చేస్తున్నాయి. (వలవల, కిలకిల)

## VI భాషను గురించి తెలుసుకుందాం!

### స్త్రీలింగ, పుంలింగ, నపుంసకలింగ పదాలు

అ) కింది పదాలు చదువండి.

| | | | | |
|---|---|---|---|---|
| సుధీర్ | రవళి | అనిల్ | వనజ | డేవిడ్ |
| అహ్మద్ | అనిత | గోపి | పుస్తకం | శివ |
| కుక్క | పిల్లి | రహీమ్ | చెట్టు | లత |
| అమీనా | సంచి | పిట్ట | జబీనా | దర్వాజా |

పై పట్టికలోని పదాలను కింద సూచించిన విధంగా రాయండి.

| మగవారిని తెలిపే పదాలు | ఆడవాళ్ళను తెలిపే పదాలు | మనుషులు కాని పదాలు |
|---|---|---|
| | | |

SCERT, TELANGANA

పక్క పేజీలోని పట్టికలలో పదాలను వేరు వేరుగా చేసి రాశారు కదా! ఇక్కడ సుధీర్, అనిల్, డేవిడ్... మొదలైనవి మగవారిని తెలిపే పదాలు కదా! వీటినే **'పుంలింగ పదాలు'** అని అంటారు. అట్లే రవళి, అనిత, వనజ... మొదలైనవి ఆడవాళ్ళని తెలిపే పదాలు కదా! వీటినే **'స్త్రీ లింగపదాలు'** అని అంటారు. అట్లే మనుష్యులు కాకుండా ఇతర ప్రాణులు అంటే... కుక్క, పిల్లి, చెట్టు, చిలుక మొ॥వి; ఇంకా ప్రాణంలేని పుస్తకం, కుర్చీ, హైదరాబాదు మొదలగు వస్తువులను, ప్రదేశాలను సూచించే పదాలను **'నపుంసకలింగ పదాలు'** అంటారు.

**ఆ) మీకు తెలిసిన పుంలింగ, స్త్రీలింగ, నపుంసకలింగ పదాలను 10 చొప్పున రాయండి.**

పుంలింగ పదాలు : ______________________________

______________________________

స్త్రీ లింగ పదాలు : ______________________________


______________________________

నపుంసకలింగ పదాలు : ______________________________

______________________________

## నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1) | బాల్యమిత్రుల కథను సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2) | అపరిచిత పేరా ఆధారంగా తప్పొప్పులను గుర్తించగలను. | ఔను / కాదు |
| 3) | బాల్యమిత్రుల కథను సొంతమాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4) | శుభాకాంక్షలు తెలుపుతూ గ్రీటింగు కార్డు తయారుచేయగలను. | ఔను / కాదు |




**మంచి మిత్రుడు మనలను చెడుపనుల నుండి తప్పిస్తాడు. మంచి చేయడాన్ని ప్రోత్సహిస్తాడు. మన రహస్యాలను దాచిపెడతాడు. దారిద్ర్యంలో సహాయం చేసి ఆదుకొంటాడు. – భర్తృహరి నీతి**

SCERT TELANGANA

# పదవిజ్ఞానం

## అర్థాలు

**అ**

అజ్ఞాని = తెలివి లేనివాడు, తెలియని వాడు
అడుసు = బురద
అంధులు = గుడ్డివారు
అనుమానం = సందేహం
అభినందించు = మెచ్చుకొను
అభిరామ = అందమైన

**ఇ**

ఇల్లాలు = గృహిణి, భార్య

**ఉ**

ఉత్తరీయం = కండువా
ఉత్తేజం = ఉత్సాహం

**ఏ**

ఏగి = వెళ్ళి
ఏఱు = ప్రవాహము
ఏరు = నాగలి

**ఒ**

ఒసగవలయు = ఇవ్వాలి

**క**

కని = చూచి
కల్ల = అబద్ధం
కరుణ = జాలి
కరువు = క్షామము
కుత్సితుడు = చెడ్డవాడు

**గ**

గద్దించు = హుంకరించు
గిట్టుట = చనిపోవుట
గుణవంతుడు = మంచివాడు

**చ**

చనువు = దగ్గరితనం, ప్రేమ, గారాబం
చిరస్థాయి = ఎల్లప్పుడూ
చెమ్మగిల్లు = తడుచు, కనుగొలుకుల్లో నీరుబుకుట
చెరచు = చెడగొట్టు, నాశనం చేయు
చెలిమి = స్నేహం

**జ**

జగడం = కొట్లాట, కలహం
జగం = ప్రపంచం, లోకం
జనులు = ప్రజలు

**త**

తగని = సరిపోని, చేయకూడని

**ద**

దయ = జాలి, కరుణ
దండాలు = నమస్కారాలు, వందనాలు
దాసోహం = శరణుకోరడం, నేను దాసుడను
దుఃఖం = ఏడుపు
దుష్టుడు = దుర్మార్గుడు

**న**

నగరం = పట్టణం
నిశ్చలం = కదలకుండా ఉండడం
నీతిపరుడు = నీతిగలవాడు

**ప**

పదిలం = జాగ్రత్త, సురక్షితం
పసిగట్టు = గ్రహించు, ముక్కుతో వాసనచూచు
పూను = సిద్ధపడు

**భ**

భావి = రాబోయేకాలం, భవిష్యత్తు

SCERT, TELANGANA

### మ

| | | |
|---|---|---|
| మనుజుడు | = | మనిషి, మానవుడు |
| మహి | = | భూమి, ఇల, ధర |
| మూర్ఖుడు | = | తెలివి తక్కువ వాడు |
| మేరుపర్వతం | = | బంగారు కొండ (మేరువు అనే పేరుగల పర్వతం) |

### ర

| | | |
|---|---|---|
| రక్షించు | = | కాపాడు |

### ల

| | | |
|---|---|---|
| లడాయి | = | గొడవ |
| లోకం | = | ప్రపంచం |

### వ

| | | |
|---|---|---|
| విశ్వం | = | లోకం, సమస్తం |
| వింజామరలు | = | విసనకర్రలు |
| వృక్షము | = | చెట్టు |
| వేగపడక | = | తొందరపడక |
| వైకల్యం | = | వికలత్వం, లోపం |

### శ

| | | |
|---|---|---|
| శత్రువు | = | పగవాడు |
| శోకం | = | దుఃఖం, ఏడుపు |

### స

| | | |
|---|---|---|
| సమష్టి | = | కలిసి, ఉమ్మడి |
| సవివరం | = | వివరంగా |
| సాధన | = | ప్రయత్నం |
| సానుభూతి | = | జాలి |
| సుమతి | = | మంచి బుద్ధి |
| స్ఫూర్తి | = | ప్రేరణ |

### హ

| | | |
|---|---|---|
| హృదయం | = | గుండె |

SCERT, TELANGANA

## పర్యాయపదాలు

| | | |
|---|---|---|
| ఇల్లాలు | – | పత్ని, భార్య, గృహిణి |
| కుత్సితుడు | – | చెడ్డవాడు, దుర్మార్గుడు |
| మహి | – | భూమి, ధరణి, అవని |
| రాజు | – | భూపతి, ప్రభువు, ఏలిక |
| వృక్షం | – | చెట్టు, తరువు |
| శోకం | – | దుఃఖం, బాధ, ఏడుపు |
| సత్కరించడం | – | గౌరవించడం, సన్మానించడం |
| సూర్యుడు | – | రవి, దినకరుడు, భాస్కరుడు |
| స్నేహం | – | మైత్రి, నెయ్యం, సోపతి |

## ప్రకృతి-వికృతులు

| | | |
|---|---|---|
| ఆధారం | – | ఆదెరువు |
| ఆశ్చర్యం | – | అచ్చెరువు |
| కథ | – | కత |
| సహాయం | – | సాయం |
| గౌరవం | – | గారవం |
| పుస్తకం | – | పొత్తం |
| భోజనం | – | బోనం |
| క్షేమము | – | సేమము |

## పాఠ్యపుస్తక అభివృద్ధి బృందం - 2020

### సంపాదకులు

**డా॥ నందిని సిధారెడ్డి,** పూర్వ అధ్యక్షులు, తెలంగాణ సాహిత్య అకాడమీ, హైదరాబాద్.

**శ్రీ దేశపతి శ్రీనివాస్,** పూర్వ ప్రత్యేకాధికారి, ముఖ్యమంత్రి కార్యాలయం, హైదరాబాద్, తెలంగాణ.

**ఆచార్య బన్న అయిలయ్య,** ప్రధానాచార్యులు, ఆర్ట్స్ కళాశాల, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్ జిల్లా.

**డా॥ దహగాం సాంబమూర్తి,** విశ్రాంత ప్రధానాచార్యులు, ప్రభుత్వ ఉపాధ్యాయ విద్యాకళాశాల, వరంగల్.

### రూపకల్పనలో పాల్గొన్నవారు

**సువర్ణ వినాయక్,** ప్రధానోపాధ్యాయుడు, కో-ఆర్డినేటర్, కన్నాల, మంథని, పెద్దపల్లి జిల్లా.

**కె.కె.వేంకటశర్మ,** టి.పి., జి.హెచ్.ఎస్., మొఘల్‌పుర నెం-1, హైదరాబాద్.

**డా॥ గట్టు త్రివేణి,** భాషోపాధ్యాయిని, యు.పి.ఎస్.-అంగరాజుపల్లె, మంచిర్యాల.

**అవుసల భానుప్రకాశ్,** స్కూ.అ., జి.ప.ఉ.పా., లోనికలాన్, మునిపల్లి మండలం, సంగారెడ్డి

**పల్లి మాధవి,** టి.పి., భారతీయ విద్యాభవన్, జూబ్లీహిల్స్, ఆత్మకూరి రామారావు పాఠశాల, హైదరాబాద్.

**ఎల్.ఎం.ప్రసాద్,** తె.ప., సి.పి.ఎల్. అంబర్‌పేట్, హైదరాబాద్.

**సముద్రాల శ్రీనివాసాచార్య,** ఎస్.ఎ., జి.ప.ఉ.పా., నర్సాపూర్, వెంకటాపూర్ మం., జయశంకర్ భూపాల్‌పల్లి జిల్లా.

**సనా ఫాతిమా,** టి.పి., యం.ఎస్.క్రియేటివ్ పాఠశాల, హైదరాబాద్.

**ఎస్. విజయభాస్కర్,** టి.పి., జి.హెచ్.ఎస్., అఫ్జల్‌గంజ్, హైదరాబాద్.

**పల్లెర్ల రామమోహనరావు,** స్కూ.అ., జి.ప.ఉ.పా. వేముల, మూసాపేట, మహబూబ్‌నగర్.

**గాజుల రవీందర్,** స్కూ.అ., జి.హెచ్.ఎస్, కార్ఖానగడ్డ, కరీంనగర్

**ఎస్. జ్యోతి,** టి.పి., జి.హెచ్.ఎస్.టి.డి. సింగ్, బాబానగర్, హైదరాబాద్.

**వురిమళ్ల సునంద,** స్కూ.అ., కె.వి.ఎమ్.జడ్.పి.ఎస్.ఎస్., ఆళ్ళపాడు, బోనకల్, ఖమ్మం.

**చక్రవర్తుల శ్రీనివాస్,** టి.పి., జడ్.పి.హెచ్.ఎస్., చర్లపల్లి, వరంగల్ రూరల్.

**సంబరాజు రవిప్రకాశ రావు,** ఎస్.జి.టి., ప్రా.పా., గోవిందాయిపల్లె తాండ, కడ్తాల్, రంగారెడ్డి.

**కలకుంట్ల శ్రీలత,** ఉపాధ్యాయిని, ప్రా.పా., ఆరేపల్లి, సుల్తానాబాద్ మండలం, పెద్దపల్లి జిల్లా.

**డి. సురేఖ,** ఉపాధ్యాయిని, ప్రా.పా., రామడుగు, కరీంనగర్ జిల్లా.

### సమన్వయం, విషయనిపుణులు

**తహసీన్ సుల్తానా,** ప్రొఫెసర్, భాషావిభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాద్, తెలంగాణ.

SCERT, TELANGANA

## పాఠ్యపుస్తక అభివృద్ధి బృందం - 2020

**చిత్రకారులు**

**కూరెళ్ల శ్రీనివాస్,** ప్రధానోపాధ్యాయుడు, జి.ప.ఉ.పా. వెంకటేశ్వరనగర్, నల్లగొండ జిల్లా.

**డి.టి.పి., లేఔటు & డిజైనింగ్**

**ప్రతిమ పాతూరి,** హైదరాబాద్.

**పాఠ్యపుస్తక ప్రచురణ కమిటీ**

**సంచాలకులు,** పాఠశాల విద్యాశాఖ, తెలంగాణ, హైదరాబాద్.

**సంచాలకులు,** రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాద్.

**సంచాలకులు,** ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణాలయం, తెలంగాణ, హైదరాబాద్.

SCERT, TELANGANA

# నోట్స్

SCERT, TELANGANA